
# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 2 ❖ Febuary 2024



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-31 Issue-2
February 2024

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872
president@tana.org


*Secretary*
**Sateesh Kumar Vemuri**
(925) 989-4536
secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003
secretary@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
2162693227
jointsecretary@tana.org

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681
jointtreasurer@tana.org

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522
bodchairman@tana.org




**ముఖచిత్రం**
**'భారతరత్న' పి.వి. నరసింహారావు**


**భారతరత్న**
**పి.వి. నరసింహారావు**
16



యండమూరి వీరేంద్రనాథ్
సీరియల్



**వెన్నెల్లో ఆడపిల్ల - 4**
36

వంశీ - ఏవో కొన్ని
గుర్తుకొస్తున్నాయి



**మహర్షి-2**
18


## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TAANNAA Board of Directors ... 09
TAANA Foundation ... 10
TANA Foundation Donation Form ... 12
విజయవంతంగా తానా అవధాన వైభవం ... 14
భారతరత్న పి.వి. నరసింహారావు ... 16
కథ - రంగురాళ్ల కల
- ధీరజ్ వేమగంటి ... 30
జ్ఞాపకాలు
కాళీపట్నం 'జీవధార' కనుతెరిచిన క్షణం
- ఎ. జగన్నాథ శర్మ ... 48
రాయలేని రచయితలు
- జలపతి & శ్రీ అట్లూరి ... 50

# సంపాదకీయం



తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.

క్రితం నెల దివంగత ప్రధాని పి.వి. నరిసింహారావుకి 'భారతరత్న' రావడం తెలుగువారికో నూలుపోగు. ఆయనకి భారతరత్న ఇవ్వడం మనల్ని మనం గౌరవించుకున్నట్లుగ్లా భావించాలి.

ఎందుకంటే ప్రపంచ పటంలో భారతదేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించిన ప్రముఖుల్లో ఆయనా ఒకరు.

రాజకీయనాయకుల్లో రచయితలు అరుదుగా కనిపిస్తారు. పి.వి. పెద్ద సాహిత్యపిపాసి. ఆయన ప్రధానమంత్రి పదవిలో వుండగా శ్రీ నాగఫణి శర్మ శతావధానంలో ఆయనా ఒక పృచ్ఛకుడిగా పాల్గొన్నారు. ఏదో మొక్కుబడి వ్యవహారంలా కానీయకుండా చివరివరకూ ఉన్నారు. అందరి పృచ్ఛకుల పక్కనా ఒక సామాన్య వ్యక్తిలాగే తన హోదాని పక్కనబెట్టి ప్రవర్తించడం ఒక మహామనిషి సంస్కారానికి నిదర్శనం.

పి.వి. స్వతహాగా రచయితా, కథకుడు కూడా. భారతీయ ఫిలాసఫీ, సంస్కృతి గురించిన రచనా వ్యాసాంగం, తెలుగు, హిందీలో కవితలు రాయడంతోపాటు సాహిత్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. స్వర్గీయ విశ్వనాథ సత్యనారాయణ సుప్రసిద్ధ నవల వేయి పడగలును 'సహస్ర ఫణ్' పేరుతో హిందీలోకి అనువదించారు. అలాగే, కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన శ్రీ హరినారాయణ్ అప్టే ప్రముఖ మరాఠీ నవల "పన్ లక్షత్ కోన్ గెటో" పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు.

ఆలస్యమైనా అసలంటూ ఇప్పటికైనా ఇచ్చారని సంతోషిస్తూ సరిపెట్టుకోవాలి- ముఖ్యంగా తెలుగువారికి వచ్చినందుకు ఆనందించాలి .

ఈ ఫిబ్రవరి సంచిక అనివార్య కారణాల వలన ఆలస్యం అయ్యింది. మార్చి నెల సంచిక త్వరలోనే వస్తుంది.

అభినందనలతో...

**సాయి బ్రహ్మానందం**

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits








## Car Rentals

enterprise | National

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

Budget — **Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

AVIS — **Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

dollar. CAR RENTAL — **Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

Thrifty CAR RENTAL — **Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

HYATT HOTELS & RESORTS — **Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels
Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

IHG HOTELS & RESORTS — **IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

CHOICE GROUP GOODWILL PROJECTS — **Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

SHERWIN WILLIAMS. — **Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

MATTRESS FIRM — **Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

DISCOUNT TIRE — **Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

MAVIS TIRES & BRAKES — **Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

jiffy lube — **Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

Valvoline — **Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

TAKE 5 OIL CHANGE — **Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

NAPA AUTO PARTS — **NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt



**Niranjan Srungavarapu**
TANA, President



**Ashok Babu Kolla**
TANA, Secretary

**We believe members are heart for our organization and we will continuously strive to provide more benefits for our members. Should you have any questions regarding this benefits,**
**Please feel free to call Ashok Kolla @ 1-270-293-0003**

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానా సభ్యులకీ, కార్యవర్గానికీ, కొత్తగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికీ, ముఖ్యంగా పత్రిక పాఠకులకీ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు.

క్రితం నెల జనవరి 18న తానా ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ఫలితాలని సవాలు చేస్తూ ఎలక్షన్ కమిటీ అందించిన ఫిర్యాదుని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నిశితంగా పరిశీలించి, ఆయా ఫలితాలను ఫిబ్రవరి 29వ తేదీన ఆమోదించారు.

ఈ కొత్తగా ఎన్నుకోబడిన ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఫౌండేషన్ సభ్యులు, వీరందరూ మార్చ్ 1వ తేదీ నుండి వారి బాధ్యతలు స్వీకరించారు.

తానా ప్రతీ ఏటా నిర్వహించే **Matirmonial Services** కార్యక్రమం ఈ ఏడాది జూన్ 22, 23వ తేదీల్లో ఓర్లాండో, ఫ్లోరిడాలో నిర్వహించడానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. తానా సభ్యులందరూ ఈ లైవ్ ఈవెంట్‌లో పాల్గొని విజయవంతం చెయ్యాలని మా ఆకాంక్ష.

ఇవే కాకుండా ఎన్నో కొత్త కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికులు చేస్తున్నాము. ఆ వివరాలు త్వరలోనే ప్రకటిస్తాము.

తానా ఎలక్షన్ ఫలితాల ప్రకటన నిమిత్తమై ఈసారి పత్రిక ఆలస్యంగా తీసుకురావల్సి వచ్చింది.

వచ్చే నెలలో మరిన్ని కొత్త కార్యక్రమాలు మీముందు తీసుకొస్తామని హామీ ఇస్తున్నాను.

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Trerasurer*

# **TANA** BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*




**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*


# TANA FOUNDATION - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Sasikanth Vallepalli**
*Secretary*



**Srikanth Polavarapu**
*Treasurer*



**Vinaykumar Maddineni**
*Trustee (Non Donor)*



**Vidyadhar Garapati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee (Non Donor)*



**Purushotham Chowdary Gude**
*Trustee (Non Donor)*



**Srinivas Oruganti**
*Trustee (Non Donor)*

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



HEALTH INSURANCE FOR IT COMPANIES

BUSINESS INSURANCE

VISITORS INSURANCE



MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:__________________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ________________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# Telugu Association of North America
# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TANA — Telugu Association of North America, Inc. — Our Youth are Our Heritage — Est. 1977 — www.tana.org

# TANA MATRIMONY
## SPECIAL EVENT TO FIND YOUR
# SOULMATE / LIFE PARTNER

**Place : Orlando, Florida**

**Date: June 22 & 23, 2024**

**Please reserve your calendar**

**Please send Pre - Registration with details to**
**tanamatrimony_specialevent2024@tana.org**
**( Full Name, Phone Number, Email Id, and Address )**

***This event is only for Telugu bride/ groom born or brought up in USA (Age 22 and above) and their families***

Event Includes Profile Matchings,
One to One Meetings, and Special Evening with
Ballroom Dances and Programs
(Details Coming Soon...)

**For more information:**

**Niranjan Srungavarapu**
**TANA President**
**(248 342 6872)**

**Sreenivas Jarugula**
**Specal Event Coordinator**
**(TANA Ex Board of Director)**
**(407 267 7595)**

Special Event Advisors

| Dr Prasad Thotakura | Murali Vennam | Sashikant Vallepalli |
|---|---|---|
| TANA Past President | TANA Board Secretary | TANA Foundation Secretary |
| (817 300 4747) | (817 965 2500) | (917 459 2885) |

**Pre-Registration Last Date March 31st, 2024.**

# విజయవంతంగా తానా అవధాన వైభవం




తానా సాహిత్య విభాగం ‘తానా ప్రపంచ సాహిత్య వేదిక’ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశంలో భాగంగా నిర్వహించిన 65వ సాహిత్య సమావేశం ‘నేటి అవధానుల నోట-నాటి మేటి అవధానుల సాహితీఝరి’ కార్యక్రమం ఫిబ్రవరి 25వ తేదీన ఘనంగా జరిగింది.

తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు తన తొలి పలుకులలో, “అందరినీ ఆకర్షించి, ఆహ్లాదపరచే కళ మన తెలుగు అవధానం అని, అలాంటి ప్రక్రియలో విశేష ప్రతిభ కనబరుస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న అవధానులందరికీ ఆహ్వానం,” అంటూ సభను ప్రారంభించారు.

తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ... “ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న కొంతమంది అవధానులు, అమెరికా దేశంలో ఉన్న మరికొంత మంది అవధానులు ఒకే వేదిక మీద పాల్గొన్న ఈ అవధానుల సమ్మేళనం సాహిత్యచరిత్రలో ఒక ప్రత్యేక కార్యక్రమంగా నిలుస్తుందన్నారు. 13వ శతాబ్దకాలం నుండి అవధానకళ ఉన్నప్పటికీ, విద్వాన్ మాడభూషి వేంకటాచార్యులుగారిని ఆధునిక కాలంలో అవధానానికి ఆద్యులుగా పరిగణిస్తారు. 150 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 22, 1872లో కృష్ణాజిల్లా ఆగిరిపల్లిలో మొదటి అవధానం జరిగినట్లు చారిత్రిక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఇంతటి విశిష్ట అవధానకళ అంతరించిపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత, తెలుగు ప్రభుత్వాల మీద, విశ్వవిద్యాలయాల మీద, సాహితీ సంస్థలపైన ఉంద,”న్నారు.

ముఖ్యఅతిథిగా హాజరైన అపూర్వ పంచ సహస్రావధాన సార్వభౌమ డా. మేడసాని మోహన్

మాట్లాడుతూ.. తెలుగువారికే సొంతమైన ఈ అవధాన ప్రక్రియలో ఎందరో అవధానులు అత్యంత ప్రతిభావంతంగా అవధానాలు చేశారని, కాలక్రమంలో యీ అవధాన కళ కూడా అనేక మార్పులకు గురైనప్పటికీ, యువ అవధానులను తయారుజెయ్యడం, అవధాన వైభవం కోల్పోకుండా భావితరాలకు ఈ కళను అందించవలసిన బాధ్యత మన అందరిపైనా ఉందని గుర్తుచేస్తూ, శతావధాని గాడేపల్లి వీర రాఘవశాస్త్రిగారి అవధాన వైభవాన్ని గొప్పగా ఆవిష్కరించారు.

విశిష్ట అతిథులుగా పాల్గొన్న అవధానులలో మహిళావధాని డా. బులుసు అపర్ణ, అవధాని శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారి సాహితీ వైభవాన్ని, అవధాని డా. బోచ్కర్ ఓం ప్రకాష్ - జంట అవధానులు: తిరుపతి వేంకటకవులు (శ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రి, శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి) గారి వైభవాన్ని, ఆముదాల మురళి - అవధాని పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావు అవధాన విన్యాసాలను, అవధాని డా. రాంభట్ల పార్వతీశ్వర శర్మ - జంట అవధానులు: వేంకట రామకృష్ణకవులు (శ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రి, శ్రీ వేదుల రామకృష్ణశాస్త్రి) అవధాన కళను, 17 సంవత్సరాల వయస్సులోనే శతావధానం చేసిన ఉప్పలధడియం భరత్ శర్మ - శతావధాని డా. కడప వెంకట సుబ్బన్న పాండిత్య ప్రతిభను, అమెరికాదేశపు తొలి అవధాని డా. పుదూర్ జగదీశ్వరన్ - కొప్పరపు సోదరకవుల (వేంకటసుబ్బరాయశర్మ, వేంకటరమణశర్మ) ఆశు కవితా పద్యవేగం గురించి, అమెరికా అవధాని నేమాని సోమయాజులు - అవధాని శ్రీ నేమాని రామజోగి సన్యాసిరావు సాహిత్య వైభవాన్ని చక్కగా విశ్లేషించారు.

విశిష్ట అతిథులుగా పాల్గొన్న అవధానులందరూ అలనాటి అవధానుల సమస్యా పూరణం, దత్తపది, ఆశుకవితా అంశాలను గొప్పగా ఆవిష్కరించి తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 'అవధాన వైభవం' సభను విజయవంతం చేశారు. ❀








## భారతరత్న


# పి.వి. నరసింహారావు



మాజీ ప్రధానమంత్రి దివంగత పీవీ నరసింహారావును భారతరత్న వరించింది.

వరంగల్ జిల్లా నర్సింపేట మండలం లక్నేపల్లిలో 1921 జూన్ 28న మాతామహుల ఇంట జన్మించిన పీవీ నరసింహారావు 1991లో భారత ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడయ్యాడు. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడంలో పీవీ కీలకపాత్ర పోషించారు. బహుభాషా కోవిదుడిగానూ పీవీ నరసింహారావుకు గుర్తింపు ఉంది.

పాత కరీంనగర్ జిల్లా వంగరకు చెందిన పీవీ నరసింహారావు మంథని నియోజకవర్గం నుంచి తన రాజకీయ అడుగులు వేసారు. 1957లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. తర్వాత 1962, 67, 72లో వరుసగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన తర్వాత పీవీకి మంత్రిగా అవకాశం వచ్చింది. తొమ్మిది సంవత్సరాల పాటు ఆయన న్యాయ, సమాచార, వైద్య, దేవాదాయ శాఖల మంత్రిగా పనిచేసారు. 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమితులయి రెండు సంవత్సరాలపాటు ఆ పదవిలో కొనసాగారు. 1977లో హనుమకొండ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి కేంద్ర రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1980లో మరోసారి అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత 1984, 89 సంవత్సరాల్లో మహారాష్ట్రలోని రాంటెక్ నుంచి ఎంపీగా ఎన్నికై, కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా పనిచేసారు. 1991లో రాజీవ్‌గాంధీ మరణానంతరం అనూహ్యంగా పీవీని ప్రధానమంత్రి పదవి వరించింది. 1996 వరకు ప్రధానిగా ఉన్న పీవీ ప్రధాని పదవిని చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా, దక్షిణ భారతీయుడుగా చరిత్రలో నిలిచిపోయారు.



❖ పమిడికాల్వ మధుసూదన్

# మౌనముని పీవీ

అనేక భాషల్లో పీవీ పాండిత్యం, ఆయన రచనలు, అంతర్జాతీయ విధానాలు, రాష్ట్రమంత్రిగా, ముఖ్య మంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానిగా ఆయన తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు, ఇతర పార్టీల నాయకులను గౌరవించిన తీరు, ఆర్థిక సంస్కరణలు, వార్ధక్యంలో కూడా కొత్త విషయాలు నేర్చుకునే ఉత్సాహం. ఇలా పీవీ గురించి ఎన్నయినా చెప్పుకోవచ్చు.

## ఓర్పు

పీవీది ఎంత సుదీర్ఘ ప్రయాణం? ఎన్ని మజిలీలు? ఎన్ని సత్కారాలు? ఎన్ని ఛీత్కారాలు? ఎన్ని తిట్లు? ఒకదశలో సర్వసంగ పరిత్యాగిలా సన్యాసం స్వీకరించడానికి పెట్టే బేడా సర్దుకున్న వైరాగ్యం. అయినా బయటపడలేదు. కీర్తికి పొంగిపోలేదు. అవమానాలకు కృంగిపోలేదు. ఓపికగా, మౌనంగా, సాక్షిగా చూస్తూ ఉన్నాడు. ఆయన రోజు రానే వచ్చింది. అప్పుడు కూడా యోగిలా ఆ మౌనంతోనే అన్ని అవమానాలకు సమాధానం ఇచ్చాడు. తన ప్రత్యర్థుల ఊహకందనంత ఎత్తుకు ఎదిగాడు.

## నేర్పు

ఎక్కడి తెలంగాణ పల్లె? ఎక్కడి ఢిల్లీ గద్దె? రాజకీయ పరమపద సోపానపటంలో, అందునా అడుగడుగునా మింగి పడేసే పెద్ద పెద్ద పాముల మధ్య పాములపర్తి నరసింహారావు ప్రధాని అయ్యాడంటే ఎంత నేర్పు ఉండాలి? ఎన్ని విద్యలు నేర్చుకుని ఉండాలి? ఎన్ని భాషలు నేర్చుకుని ఉండాలి? ఎన్నెన్ని కొత్త విషయాలు తెలుసుకుని ఉండాలి? ఎంత ఉత్సాహం ఉరకలు వేసి ఉండాలి? ముసలితనంలో ఢిల్లీ తెలి మంచు ఉదయాల్లో స్వెటర్ వేసుకుని కంప్యూటర్ కీబోర్డు ముందు ప్రోగ్రామింగ్ రాయగలిగాడంటే ఎంత జిజ్ఞాస లోపల దీపమై వెలుగుతూ ఉండాలి? పది భాషలు అవలీలగా మాట్లాడాలంటే మెదడు ఎంత చురుకుగా ఉండి ఉండాలి? రాజకీయంగా ఊపిరి సలపని పనుల్లో ఉంటూ లోపల భాషా సాహిత్యాలకు సంబంధించిన ఒక మూర్తిని తనకుతాను పెంచి పోషించుకోవాలంటే ఎంత సాహితీ పిపాస ఉండి ఉండాలి? విశ్వనాథ పెద్ద నవల వేయిపడగలు, సహస్రఫణ్ పేరిట హిందీలోకి అనువదించాలంటే తెలుగుఠీవిని దేశానికి రుచి చూపించాలని ఎంత తపన ఉండి ఉండాలి?

సంప్రదాయ చట్రాల్లో ఇరుక్కుపోకుండా నిత్యం కాలానుగుణంగా మారడంలో పీవీ వేగాన్ని చాలా మంది ఆయన సమకాలీనులు అందుకోలేకపోయారు. మన్మోహన్‌సింగ్‌ను ఆర్థికమంత్రిగా తన కొలువులో పెట్టుకోవడం అప్పట్లో ఒక సాహసం. కునారిల్లుతున్న ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టడానికి ఆయన చేసిన మార్పులే ఇప్పటికీ దారిదీపాలు. రెవెన్యూ సంస్కరణలు, పేదవారికి హాస్టల్ చదువులు, వినూత్న నవోదయ చదువులు... రాస్తూ పోతే రాయలేనన్ని మార్పులు.

ఆర్థిక సంస్కరణల కోసం మన్మోహన్‌ను, అంతర్జాతీయ యవనిక మీద భారతవాణిని వినిపించడానికి ప్రతిపక్ష నాయకుడు వాజపేయిని కోరి చేర్చుకున్నాడు. సహనంతో, తెలివితేటలు, తెగువతో కార్యదక్షులను కూర్చుకున్నాడు. చివరికి కాలాన్ని కూడా తనకు అనుకూలంగా కూర్చుకున్నాడు.

సామాన్యుడిగా పుట్టి అసామాన్యుడిగా ఎదిగి, ఒదిగిన పీవీ మన ఠీవి అనుకుని విగ్రహాలు పెడితే కూడళ్లలో మౌనసాక్షిగా ఉండిపోతాడు. మనం తెలుసుకుని నడవదగ్గ అడుగుజాడ పీవీ అనుకుంటే నిజంగా మన మనసుల్లో పీవీ ఠీవి అవుతాడు.

సాక్షి దినపత్రిక సౌజన్యంతో




తెల్లవారుఝామునే కారు దిగి సముద్రంవేపు నడుస్తుంటే చీకటి గాలి, కెరటాల హోరు. ఈ ప్రపంచంలో ఇంకెవరూ లేకుండా నేనొక్కడ్నే ఉన్నాననిపిస్తుంది.

భీమిలి దగ్గర్లోనే ఉందనేమో చలం అనువాదం చేసిన కవిత్వం నా గురించే అన్నట్టు గుర్తుకొస్తుంది.

*నాలో ఎన్నో లోపాలున్నాయంటావా?*
*ఉండనీ, నేనేం చెయ్యను?*
*విధి ఫలకంపైన చిత్ర జగత్కారకుడు*
*నన్నావిధంగా రూపొందించాడు...*

దూరంగా వచ్చెళ్లినా పెద్ద కెరటం చప్పుళ్లు. ఆగిన కారు డోరు మూసిన చప్పుళ్లు... ఆ ఉదయం గాలి చప్పుళ్లు.

బంగారు కాంతుల ఆ పొద్దుటపూట... ఆ వెచ్చటి కిరణ స్పర్శలో... రబీంద్రనాథ్ టాగూర్ గీతాంజలిని తెలుగులోకి అనువదించిన ఆ చలంగారి బంగారు వాక్యాలు ఈ కెరటాల్తో పాటే ఒడ్డుకొస్తున్నాయి.

"దేనిమూలాన నిన్ను నా సర్వస్వమూ అనుకోగలనో నాలోని ఆ కొంచాన్ని మాత్రమే మిగిల్చి వుంచు.

నా స్వేచ్ఛలో ఏం కొంచెం మూలాన నేను నిన్ను ప్రతివేపునా స్పృశించగలనో, ప్రతిదాంట్లోనూ నీకు సమీపవర్తిని కాగలనో, ప్రతి నిమిషం నీ ప్రేమని నాకర్పించుకోగలనో అంతమాత్రం స్వేచ్ఛనే నాలో మిగుల్చు.

ఏ బంధలేశం మూలాన నీ సంకల్పానికి నేను కట్టుబడతానో... నా జీవితంలో దేనివల్ల నీ ఉద్దేశం సఫలమౌతుందో ఆ నీ ప్రేమబంధాన్ని మాత్రమే నాలో మిగిలి వుండనీ..."

కారు దిగి నా దగ్గరకొచ్చిన కెమేరామేన్ హరి అనుమోలు, "షాటేంటండీ?" అన్నాడు. చెప్పేను.

వచ్చిన నాగరా ఇంజినీరు, "సౌండ్ ఎక్కడ్నించీ?" అన్నాడు. చెప్పేను.

రంగురంగుల డ్రెస్సులేసుకున్న డేన్సర్లు వరసగా నిలబడి ఉంటే, "కెరటం వచ్చి వాళ్లని గట్టిగా కొట్టాలి... ఇంకా బాగా వెనక్కి వెళ్లమను," అంటున్నాను ఆ డేన్స్ అసిస్టెంట్ శ్రీపద్మతో.

"వెనక్కి... బాగా వెనక్కెళ్లండి..." అరుస్తా తమిళంలో చెబుతోందా తమిళ్ డేన్సర్లకి.

మా వెనక నిలబడున్న జనంలో ఒకతను, "ఇంకా వెనక్కెళితే చాలా లోతు. ఆమధ్య ఫలానా అతను మునిగి చనిపోయింది ఇక్కడే," అంటున్న మాటలు నాకు వినిపించడంలేదా సముద్రం హోరులో.

షాట్ తియ్యడం అయ్యేకా పరుగెట్టుకుంటా నా దగ్గరకొచ్చినా మనిషి, "ఇందాకట్నుంచి అరుస్తున్నా నన్ను పట్టించుకోడంలేదు మీరు," అంటా అరిచేడు.

"ఏంటి మీ గొడవా? అసలెవరు మీరూ?" అతని మీదకెళ్తా అడిగేడు మా ప్రొడక్షన్ స్వామి.

"మాది ఇక్కడే ముత్యాలవానిపాలెంలెండి."

"అయితే?"

"ఇందాకట్నుంచి అరుస్తా చెబుతున్నాను గదా? ఇక్కడే ఆమధ్య మా మావయ్యగారబ్బాయి చనిపోయింది. ఆ ఆడపిల్లలు ఇంకో రెండు అడుగులు వెనక్కిగానీ వేసుంటే పాతాళంలోకి వెళ్లిపోయుందురు," అంటా అతను చెప్పడం మొదలెట్టేటప్పటికి ఒక రకం ఒణుకు పుట్టింది లోపల. లొకేషన్ షిఫ్టింగ్ చెప్పేసేను.

*

ఓ పక్కనించి షాట్లు తీస్తున్నా పొద్దున్న తను చెప్పిందే గుర్తుకొస్తుంది.

"భ్రమలో పుట్టి, శ్రమలో పెరిగి, మమ అనుకుంటూ మట్టిలో కలిసే చర్విత చర్వణ చరిత్ర లోపల నీకన్నా ముందు పుట్టాను నేను... నా కన్నా ముందు వెళ్లిపోయావు నువ్వు. నువ్వు అంతులేని చలన చిత్రానివి. అనంతమైన సత్యానివి."

ఎంత గొప్పగా చెప్పేరు వేటూరిగారు! ఆయనొక్కరే చెప్పగలరలాగ.

ఎక్కడా తెగని ఆ ఆలోచనలు... ఎక్కడా ఆగని ఈ సినిమా పన్ల మధ్య తిరిగెళ్లడానికి కారెక్కబోతుంటే కనిపించినా కొండూరి రామరాజు, "నీ కోసమే చూస్తున్నాను," అన్నాడు.

"నువ్వెప్పుడొచ్చేవ్?" అడిగేను.

"మా మేనకోడలు మొగుడికి స్టీల్‌ప్లాంట్‌లో ఉజ్జోగం. ఈ వైజాగు మాకు దగ్గరే గాబట్టి వస్తానే ఉంటాం అస్తమానం," అంటా నా కారెక్కి మరి మొదలెట్టేడు.

మేం దిగినా గెస్ట్‌హౌస్ రూమ్‌లోకొచ్చేకా, "ఈసారి సినిమా పేరేంటో?" అన్నాడు.

"మహర్షి..." అన్నాను.

"లవ్‌స్టోరీ గానీనా?"

"ఔను. ఒకతని ప్రేమకథ..."

"లవ్‌స్టోరీకి మహర్షి అన్న పేరు బాగుంది," అంటా ఆగి, "ప్రేమకథ అంటే అదే గుర్తుకొస్తది నాకు. అదే మన దొమ్మేటి మంగరాజు లవ్‌స్టోరీ. మర్చిపోయావా ఏంటీ?" అన్నాడోలేదో నా ముఖం అదోలాగైపోయింది.

అలా అర నిమిషం పాటుండిపోయిన నేను నెమ్మదిగా ఆ గది ఎడంపక్క కర్టెన్ లాగి, ఆ గాజు తలుపులు తెరిచి బాల్కనీలోకెళ్లి నిలబడ్డాను. రోడ్డుకా పక్కనున్న సముద్రం ఒడ్డుకొస్తున్న కెరటాలు చాలా గట్టిగా కొట్టుకుంటున్నాయేమో చీకట్లో కనపడ్డంలేదు.



ఆకాశంవేపు చూస్తే మెరిసే చుక్కలు... తెల్లవార్లూ పూసిన ఆ చెట్టుమీంచి నేలమీదకి రాలే తెల్లటి పారిజాతాలు ఇప్పుడు ఆకాశానికి అంటుకుపోయున్నాయని పిస్తుంది.

ఆ దొమ్మేటి మంగరాజు... ఎప్పుడూ సీరియస్‌గా వుండే అందమైన మంగరాజు... ఈ ప్రపంచంలో ఆడ మనిషిని ప్రేమించడానికి అతనిముందింకెవ్వడూ పనికిరాడు అనిపించేంత గొప్ప ప్రియుడైన మంగ రాజు... కవిరాజు కవిత్వాన్ని ఎప్పుడూ గుర్తుచేసు కుంటా అప్పగించే మంగరాజు... ఆ సాయంత్రం చెప్పిన కవిత్వం ఇంకా గుర్తుంది...

హంసల ఈదులాట కూడా నిషేధించి... సరో వరంలో అలలన్నీ చెరిపివేశాను. మబ్బులు తొలగి పోయాక ఏ క్షణాన్నయినా నీ బింబం అందులో తళుక్కున మెరిస్తే చూసుకుందామని...

...అలాంటి మంగరాజు.

ఈ విశాఖపట్నం సముద్రం గాలితోపాటొచ్చిన ఈ రామరాజుగాడు ఈ సాయంత్రంపూట ఎంత బాగా గుర్తుచేసేడా మంగరాజునీ ? మొదలెట్టిన ఈ మహర్షి సినిమాకి గొప్ప ఇన్స్పిరేషన్ కదూ ఆ మంగరాజు?

*

రోజూ వాళ్ల చెల్లూరులో బస్సెక్కి ఈ రామచంద్ర పురం జూనియర్ కాలేజికొస్తుందా మల్లీశ్వరి. పూర్వం సినిమాల్లో హీరోయిన్ భారతి పోలికలు బాగా వుంటాయా మనిషిలో. గమ్మత్తైన కళ్లు, పొడుగాటి జడ. ఆ మల్లీశ్వరంటే ప్రాణం మంగరాజుకి. లేత నీలం చీరలో నడిచొస్తుంటే దూరాన్నించే రెప్ప ముయ్యకుండా చూస్తూండిపోతాడు.

ఆవేళ రాజుగారి హాల్లో కథానాయిక మొల్ల మేట్నీ ఆటకొచ్చింది మల్లీశ్వరి. వెనక సీట్లో కూర్చుని వేలాడ్తున్న ఆ మల్లీశ్వరి పొడుగాటి జడ చివరి సుతలు అంగుళం మేరకి కట్ చేసేక ఆటిని పొట్లం గట్టుకుని ఆ చీకట్లో జనాల మధ్య అడ్డంగా అడుగులేసుకుంటా వెళ్లిపోయేడు.

అక్కడ్నించి రోజూ పొద్దుట నిద్రలేచిన వెంటనే ఆ పొట్లం విప్పి చూసుకున్నాకాగానీ తక్కిన పన్లు మొదలెట్టేవాడు కాదు. అది చూసిన పళ్ల కొట్టోళ్ల వీర్రాజు ఆవేళా పొట్లం లాక్కుని పారిపోడం మొదలెట్టేడు.

అంతే. గేలాపెత్తినాడ్ని తరుముతుంటే అంద కుండా పారిపోతున్నాడు. చెరువుగట్టవతల శివాలయం లోకి దూరుతున్నప్పుడు సిమ్మెంటు బెడ్డితో ఆడి తల కాయ బద్దలుగొట్టి మరీ ఆ పొట్లం లాగేసుకున్నాడు.

బస్సు దిగి కాలేజీలోకెళ్లే మల్లీశ్వరి సాయంత్రం బయటికొచ్చి మళ్లీ బస్సెక్కేదాకా చూస్తా సాగనంపు తున్నాడుగానీ ఆ మనిషికి మట్టుకి కనపడ్డంలేదు.

సంక్రాంతినాడు ఆ మల్లీశ్వరిని చూడ్డానికని చెల్లూరెళ్లిన మంగరాజుకి వాళ్ల పక్కింట్లోంచొస్తున్న కాకి రాంబాబు కనిపించేడు.

రామచంద్రపురంలో సుబ్బారెడ్డిగారి సీవండి గిన్నెల కొట్లో పనిచేస్తున్న రాంబాబు ఫ్రెండయ్యేడీ మంగరాజుకి. ఆ సాకుతో శలవులరోజు సాయంత్రా లప్పుడా పల్లెటూరైన చెల్లూరొచ్చేవోడు.

మంగరాజుకి అక్కడా కవిరాజు కవిత్వం గుర్తొస్తా వుండేది... "విద్యుత్తు సరఫరా ఆగిపోతే తప్ప, ఏ రాత్రీ కనిపించని నక్షత్రాల కోసం మీ పల్లెకి వలస వచ్చేను... అమ్మో ఇక్కడ పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి..." అంటా కవిరాజుగార్నోసారి గుర్తు చేసుకున్నాడు.

ఆ ఆదివారం సాయంత్రం పానంగిపల్లి నించొచ్చిన వాళ్ల మేనత్తతోపాటు ఊళ్లోకి దిగిన మల్లీశ్వరి పాపులర్ షూమార్టులో తన సైజు చెప్పుల జత చూసి రేటెక్కువని బయటికొచ్చేసింది. దూరంనించి అది చూసిన మంగరాజు, ఆ షాపులోకెళ్లి మల్లీశ్వరి వదిలేసినా చెప్పుల్ని కొని వాళ్లెనకే నడుస్తున్నాడు.

వాళ్లూరు మీంచెళ్లే పామర్రు బస్సు ఎక్కితే తనూ ఎక్కి మల్లీశ్వరాళ్ల సంచిలో ఈ చెప్పుల జత వేసేసి దొంగోళ్లా ఆ బస్సు దిగొచ్చేసేడు.

ఆవేళ సాయంత్రం ఈ మల్లీశ్వరి తండ్రిగారికి ఒంట్లో బాగోకపోతే రామచంద్రపురంలో వున్న గాంధీ డాక్టరుగారి హాస్పిటలుకొచ్చేరు.

గబగబా ఆయన దగ్గరకెళ్లిపోయిన మంగరాజు ఆ ముసలాయన్ని డాక్టరుగారి దగ్గరకి తీసుకెళ్లి చూపించేకా డాక్టరుగారిచ్చిన మందులచీటి పట్టుకునెళ్లి

పసలపూడి కృష్ణ బావగారి శ్రీదేవీ మెడికల్ స్టోర్స్‌లో కెళ్ళి కొని తెచ్చిస్తున్న మంగరాజునే విడ్డూరంగా చూస్తు న్నాయన, “ఇంత సాయం చేస్తున్నావు... ఎవర్నాయనా నువ్వు?” అన్నారు.

“మాదీవూరేలెండి,” అంటా నవ్వేసి ఆయన్ని జట్కా బండెక్కించి, చినరాజుగారి కోట పక్కనున్న బస్టాండ్లోకి తీసుకొస్తుంటే, “చాలా సాయం చేస్తున్నావు. నీ పేరేంటి నాయనా?” అన్నారు.

నవ్వేసినా మంగరాజు, “తమరు బస్సెక్కేకా చెపుతాను పదండి...” అన్నాడు.

సీట్లో ఆయన్ని కూర్చోబెట్టి టికెట్టు కొనిస్తుంటే, “మందులకీ టిక్కెట్టుకీ...” అంటా ఏభై కాయితం ఇస్తున్నాయన్తో, “తీసుకుంటానండి,” అంటా ఆ బస్సు కదిలేదాకా దాని కిటికీ దగ్గర నిలబడున్నాడు తప్ప ఆయనిచ్చే డబ్బులు తీసుకోలేదు. అసలు తన పేరు చెప్పలేదు.

కొందరు పొద్దుట లేచిన వెంటనే దేవుణ్ని చూస్తారు. లేకపోతే విప్పిన రెండు చేతులూ చూసు కుంటారు. కానీ ఈ దొమ్మేటి మంగరాజు పొట్లం విప్పి ఆ మల్లీశ్వరి వెంట్రుకల్ని చూసుకుంటా ఆ కవిరాజు గారి కవిత్వాన్ని తల్చుకుంటున్నాడు.


“నెలవంక ప్రమిదలో శుక్రదీపం... ఎంత అద్భుతం! నాలో నిన్ను దర్శించుకున్నాను!!” ...తల్చు కుంటా నవ్వుకుంటుంటే ఏమాత్రం అర్థంగాటంలేదు మాకు. పిచ్చోడా అంటే కాదు. ఒక రకం ప్రేమ పిచ్చోడా అంటే అదీకాదు. ఏది ఎందుకు చేస్తున్నాడో ఏది ఎందుకు చదువుకుని గుర్తు చేసుకుంటున్నాడో... చూస్తున్న మాకేం అర్థం గాటంలేదు.

అసలతను చేస్తున్న పనుల్లో దేనికన్నా ఎదురు చూస్తున్నాడా? అడిగితే మనం చేసే ప్రతి దానికీ ప్రయో జనం ఆశించాలా? అంటాడేమో?

ఏమాత్రం అర్థంగాని మేం చాలా పెద్ద చర్చలోకి దిగేంగానీ ఏం తేలలేదు.

మాలో ఒకడైన వెంకటరత్నం మట్టుకు, “చేస్తున్న అతని పన్ల వెనక ఏదో వుంది,” అని మాత్రం అనగల్గేడు.

❇



శివాలయం ఎదురుగుండా వున్న ఆ పొన్నచెట్టు కింద ఢమరుకం వాయిస్తా ఉర్దూ యాసలో మాటాడ్తు న్నాడా సాయిబు. వాళ్లలో వున్న ఆ కుర్రోడు ఖాళీగా వున్నా పాములబుట్ట చూపించి అందులో ఒక రంగు కాయితం ముక్కేసేకా బుట్ట మూతెట్టి తిరిగి తీసేటప్ప టికి చిన్ని చెవులపిల్లి బయటికొచ్చింది. ఖాళీ కుంచాన్ని అక్కడ నిలబడున్న ఆడపిల్ల కాళ్ల మధ్యలో పెట్టి రూపాయి నోట్లు కురిపించేడు. ఉంగరాన్ని మాయం చేసి మళ్లీ తెప్పించేడు.

ఆ మోళీ చూస్తున్న జనాల మధ్యలోకొచ్చినా దొమ్మేటి మంగరాజు ఆ మోళీ ఆట చూస్తున్నాడు.

ఇలా చాలా చేస్తా కలగల్సిన ఉర్దూ తెలుగు మాటాడ్తున్నాళ్లు, “ఇందులో మా గొప్పేంలేదు... ఇదంతా కొత్తలంక బాబామహత్యం,” అంటా తావీదులు అమ్మడం మొదలెట్టేరు.

అది చూస్తానే వున్న మంగరాజు దృష్టి ఎదురు గుండా వున్న శివాలయంలోకెళ్తున్న ఆ మల్లీశ్వరి, వాళ్ల అక్క నాగేశ్వరి మీద పడేటప్పటికి మరి పరుగు లంకించుకున్నాడు.

చెప్పులు విడిచిపెట్టి గుళ్లోకెళ్లడానికి వాటికి కాపలాకాసే మనిషి కోసం చూస్తున్నారు వాళ్లిద్దరూ.

దూరాన్నించి వాళ్లని చూస్తున్నాడు మంగరాజు.

ఎవరూ కనబడకపోయేటప్పటికి వాటినా బయట వదిలేసి లోపలికెళ్తుంటే ఈ మంగరాజా చెప్పుల వేపెళ్లేడు.

ఔను... అవే. ఆ పాపులర్ షూమార్ట్‌లో మల్లీశ్వరి సెలెక్ట్ చేసుకుంటే తను డబ్బులిచ్చి కొని, ఆ మనిషి సంచిలో వేసిన చెప్పులు. వాటినే వేళ్లతో తడిమిన మంగరాజు, ‘ఆ మల్లీశ్వరి లేలేత పాదాల కింద ఎంత

మృదువుగా నలుగుతా అరుగుతున్నాయీ చెప్పులూ,’ అనుకుంటా అటూ ఇటూ చూస్తా వాటికి కాపలా కాస్తా రోడ్డుకాపక్క తావీదులు అమ్ముతున్న మోళీవాళ్లనే చూస్తున్నాడు.

వున్నట్టుండి మబ్బులు మూసుకుపోయి గాలి పెరగడంతో రోడ్డుపక్క పడున్న ఎండుటాకులూ, రంగురంగుల ప్లాస్టిక్ కాయితాలూ దుమ్ముతో పాటె గురుతున్నాయి. అలా చుట్టుకుంటా వెళ్లిపోతున్నా గాలి మంగరాజుని కూడా ముట్టుకునేటప్పటికి నవ్వుతా పెదవి విప్పినా మంగరాజు...

గాలి దిక్కూ దివాణం లేని బికారి- నిలకడ లేకుండా ముల్లోకాలూ తిరుగుతూ కాలక్షేపం చేస్తూం టుంది!

అంటా ఎప్పుడో చదివిన ఆ కవిరాజుగారి కవిత్వం గుర్తుచేసుకుంటుంటే మల్లీశ్వరొస్తుందాళ్లక్కతో పాటు.

స్తంభం వెనక్కెళ్లిన మంగరాజు చెప్పుల్లో కాళ్లెట్టి నాళ్లు రోడ్డెక్కుతుంటే జాయిగా ఆళ్లెనకాలే నడుస్తున్నాడు.

గాలితోపాటు ఆకాశాన్ని మూసుకుపోతున్న మబ్బులు. నడుస్తున్న జనాల్లో స్పీడు పెరుగుతుంది. ఇద్దరు మనుషుల్నెక్కించుకున్న ఆ రిక్షావోడు తొక్కలేక దిగి లాగుతున్నాడు. ఎవడో మనిషి ఎర్రటి కాల్‌గేస్ సిలిండర్ సైకిలెనక కేరేజీకి కట్టుకుని పోతున్నాడు. ఎడంపక్కకి తిరిగితే మిఠాయి కిళ్లీలు కడ్తున్న రాజు గారు ఎవరితోనో మాటాడ్తున్నారు నవ్వుతా. ఎడంపక్క నున్న కరెడ్లోళ్ల మందులషాపులో జనమెవ్వరూ లేరు. నడుస్తున్న ఆడోళ్లెనకాలే తను.

బస్టాండ్‌లో కెళ్లేటప్పటికి చీకటి పడిపోయింది.

గంటా రెండు గంటలు చూస్తానే వున్నారాళ్లు.

ఇంకోపక్కనించి వాకబు చెయ్యటం మొద లెట్టిన మంగరాజుకి ఆ పామర్రు బస్సు వస్తదన్న నమ్మకం కనపడ్డంలేదు.

చెల్లూరొస్తావా అంటా వాళ్లడుగుతున్న రిక్షా వాళ్లంతా వర్షం చాలా దట్టిగా మొత్తేలాగుంది రావంటే రావంటున్నారాళ్లు.

కుర్రోడైన రిక్షావోడొకడి దగ్గరకెళ్లి, “నీ పేరేంటి?” అన్నాడు మంగరాజు.

“పౌల్‌రాజు,” చెప్పేడా బలమైన రిక్షా కుర్రోడు.

“చెల్లూరొస్తావా?” అన్నాడు మంగరాజు.

“వర్షం మొత్తేలాగుంది గదా?” అన్నాడా పౌలు గాడు.

“ఎంతన్నా పర్లేదు పౌలూ.”

“పాతికిస్తారా?”

“ఎక్కువ గదూ?”

“అందుకే అడిగేను మరి...”

“సరే,” అన్నా మంగరాజు... “అదిగో ఆ రేకుల షెడ్డు దగ్గర నిలబడున్నారే ఇద్దరాడోళ్లు... ఆళ్ల దగ్గరకెళ్లి మనం మాటాడుకున్నవేవీ చెప్పకుండా చెల్లూరొస్తాను అన్జెప్పు. ఆళ్లెంత ఇస్తానంటే అంతా తీసుకో... మిగతాది నేనిచ్చేస్తాను...” అన్నాడు.

ఆలోచించుకున్న పౌలురాజు, ‘ఇదేదో బానే వుంది. సరే అయితే మరి...’ అనుకుంటా బయల్దేరు తుంటే రెక్కట్టుకుని ఆడ్నాపిన మంగరాజు, “మనిద్దరం ఇక్కడ మాటాడుకున్నదేదీ ఆళ్లతో అనకు. అసలు నా గురించేం చెప్పగూడదు,” అన్నాడు.

ఆ చీకట్లో అదోలాగ నవ్వినా పౌలుగాడు, “ఆళ్లిద్దర్లో మీ ఇలాకా ఎవరన్నా వున్నారా?... ఆ మనిషి తో దెబ్బలాటెట్టుకుని ఎన్నాళ్లయ్యిందీ?” అన్నాడు.

“కొట్టేనంటే గూబ పగిలిపోద్దొరేయ్.”

“అదిగాదండి బాబూ. ఫ్రెండ్షిప్‌కొద్దీ అడుగు తున్నాను.”

“అలాగే అడుగుదూగానీ ఎళ్లి నేను చెప్పినట్టు మాటాడిరా...” అంటే భలే మంచి బేరం అనుకున్నాడో ఏంటో అదే మాట పాటలాగ పాడుకుంటా వెళ్లి కాసేపయ్యేక వెనక్కొచ్చినాడు, “ఆర్రూపాయలిస్తావం న్నారా ఆడోళ్లు,” అన్నాడు.

“మిగతాది నేనిస్తాన్లేగానీ ...ఒప్పేసుకో,” అన్నాడు మంగరాజు.

ఆకాశంకేసి చూసినా పౌలు, “బాగా మూసే సింది. చాలా గట్టిగా మొత్తేలాగుంది...” మంగరాజు సైడు తిరుగుతా, “మీది సైకిలా మోట్రుసైకిలా,” అనడిగేడు.

"ఇప్పుడు నా దగ్గర సైకిలే వుంది. మా ఇంటి అరుగుమీద సువేగా బండి కూడా వుంది. ఎందుకూ?" అన్నాడు మంగరాజు.

"పైన చూసేరు కదా... కుమ్మడం మొదలెట్టిం దంటే అంతే సంగతులు. గొయ్యేదో గొప్పేదో తెలీదు. మీరు నా వెనకాలే రావాలి. ఎక్కడన్నా నేను లాగలేక పోతే మీరు తోస్తా వుండాలి..."

అర్నిమిషం ఆలోచించేడు మంగరాజు. వేరే దారి లేదు.

"సర్లే... ముందెల్లి ఆళ్లని ఎక్కించుకో. ఇదిగో ఒరేయ్.. నా గురించేవన్నా చెప్పేవనుకో ఏగాణీ ఇవ్వను..." అని వార్నింగ్‌లాంటిదిచ్చేడు మంగరాజు.

మళ్లీ అదోలా నవ్వేసిన పొలు, "స్టోరీ మొత్తం అర్థ వయిపోయేకా ఎందుకు చెప్తానూ?" అంటా వెళ్లేడు.

వాళ్లెక్కిన రిక్షా వెనకాలే మంగరాజు సైకిలు. ఆకాశం ఏ క్షణాన్నయినా కొట్టి కురిసేసేలా వుంది.

అలాగా రామచంద్రపురం దాటేసి పసలపూడికి ముందొచ్చే బంగళాతోట దాటబోతుండగా మరి మొత్తడం మొదలెట్టింది వాన.

రిక్షాలోవున్న ఆడోళ్లిద్దరూ కంగారుపడుతున్నట్టు మాటాడుకుంటున్నారు.

'ఎదవనోరేడిది...' అని తిట్టుకుంటా తడిసి పోతున్న మంగరాజు ఆ రిక్షా వెనకాలే తన సైకిలు తొక్కుకుంటా వెళ్తున్నాడు.

అలాగ పసలపూడి దాటేక లాకుల దగ్గర ఆ ఎత్తు ఎక్కించలేక అవస్థపడ్తున్న పొలుగాడు, "అబ్బా... మెరక లాగలేకపోతన్నాను..." అంటా అరుస్తా దిగిలాగు తుంటే తన సైకిలు కాలవ దగ్గర గోపాలరావు హొటేలు గోడకానించినా దొమ్మేటి మంగరాజు మరి తొయ్యడం మొదలెట్టేడు.

అలాగా వంతెన దిగేకా చింతావోరి సావిడి దగ్గరా, సుగర్ ఫ్యాక్టరీ దగ్గరా ఇలా ఎక్కడబడితే అక్కడ భోరుమంటా కురుస్తున్న ఆవర్షంలో తడుస్తా తోస్తానే వున్నాడు.

ఆ రిక్షా పూలరథంలా అనిపించిందిందా రాత్రి పూట మంగరాజుకి. చలికి గజగజా ఒణికిపోతున్నా కవి రాజు కవిత్వం మాత్రం గుర్తుకొస్తానే వుంది.

కాలం పూలతేరై ప్రవహిస్తున్నప్పుడు నీ దరహాసాన్ని దర్శించాను- ఎలదేటినై.

కాలం మేఘమాలై వర్షిస్తున్నప్పుడు నీ దయా గుణానికి హర్షించాను- బీడుబీటనై.

కాలం సంపద కోల్పోయి మొండిచేతులతో నిల బడ్డప్పుడు నీ దానశీలతను స్పర్శించాను- చిగురు టాకునై...



మొత్తానికి చెల్లూరు వూళ్లోకెళ్లి ఎడంపక్కకి, ఆ తర్వాత కుడిపక్కనున్నా వేణుగోపాలస్వామి గుడి దాటుతుంటే అప్పటికి తగ్గుముఖం పట్టింది వర్షం.

మల్లీశ్వరి ఎక్కిన రిక్షాని తోసిన తన చేతుల్ని ఓసారి చూసుకున్నాడు మంగరాజు. నీళ్లకి నాని పోయున్నాయిగానీ... వెన్నెల్లో ఊరేసినట్టున్నాయి అనుకున్నాడు మంగరాజు.

'ఇంతకాలం నా కళ్లు మల్లీశ్వరిని ఆరాధించాయి. ఇప్పుడు నా చేతులు మల్లీశ్వరి బరువుని కొంచెం పంచుకున్నాయి,' అని తన చేతుల్ని చూసి తెగ మురిసి పోయేడు.

"ఇక్కడే ఆపాపు..." అంది మల్లీశ్వరి.

ఆగి రిక్షాలోంచి దిగుతుంటే వాళ్లక్క నాగేశ్వరి, "బానే తీసుకొచ్చేడీ కుర్రోడు," అంది.

"నాలుగన్నాను గదా? ఇదిగో ఆరు," అంటా ఇచ్చేసి చేతిలో వున్న సంచీతో లోపలకెళ్లిపోయిందా మల్లీశ్వరి.

రిక్షా వెనక్కి తిప్పిన పొలు కాస్త దూరంగా మూసేసున్న రెడ్డిగారి కాఫీ హొటేలు దగ్గర నిలబడున్న మంగరాజు దగ్గరాపేటప్పటికి, "ఆడోళ్లకేమాత్రం తెలీకండా బాగా మేనేజ్ చేసేవురా. ఆళ్లు లోపలకెళ్లే టప్పుడేం చెప్పలేదు గదా?" అన్నాడు.

"భళేవోరే," అంటా నవ్వినా పొలుగాడికి పాతిక రూపాయిలిచ్చేసి రిక్షాలో కూర్చున్న మంగరాజు, "నన్నా పలసపూడి కాలవ దగ్గర దింపెయ్," అన్నాడు.

"దార్లో ఎక్కడన్నా లాగలేకపోతే తొయ్యాలి మరి."

"వానా ఈదురుగాలీ తగ్గిపోయేకా కూడా ఏంట్రా నీ వాగుడూ? ఎక్కువ మాటాడితే ఎడంకాలి చెప్పు తెగిపోద్ది."

*

నాలుగు రోజుల్నుంచా మల్లీశ్వరి రాడంలేదు. దాంతో రాంబాబు పనిచేసే సీవండి గిన్నెల కొట్లోకెళ్లిన మంగరాజు విషయం చెప్పి, "ఏంటీ ఏవయ్యింది?" అన్నాడు.

"ఏమో. ఈమధ్య నేను కూడా లేటుగా వెళ్తన్నాను ఇంటికి," అన్నాడు రాంబాబు.

మర్నాడు మధ్యాన్నం తన మోపెడ్ బండిమీదా చెల్లూరెళ్లిన మంగరాజుకి ఆ మల్లీశ్వరి ఇంటి ముందు జనం కనిపించడంతో కొంచెం కంగారు పుట్టింది.

ఏంటా? అంటా ఎంక్వైరీ చేస్తే రెండు మూడు రోజుల్లో పెళ్లని తెల్సింది.

అవునా అంటా అదోలాగ ఆ రాత్రంతా ఇదైన మంగరాజు కాకి రాంబాబు దగ్గరకెళ్లి అంతా చెప్పి, "మరి నాకీ ముక్క చెప్పలేదేంటీ?" అన్నాడు.

అడిగిందానికి ఆన్సరివ్వకుండా అదోలాగ నవ్వేడా రాంబాబు.

"పెళ్లెప్పుడంట రాంబాబూ?"

"రేపు జూన్ పది అర్ధరాత్రి పన్నెండుగంటల ముహూర్తానికంట..."

"నన్నా పెళ్లికి నువ్వు తీసుకెళ్లాలి రాంబాబూ.. మనస్ఫూర్తిగా నేనా మల్లీశ్వరి తలమీద అక్షింత లెయ్యాలి."

"అలాగే మంగరాజూ. ఆవేళ రాత్రి నా సైకిలెక్కించుకుని తీసుకెళ్తాను నిన్ను."

"నీ మేలు ఈ జన్మలో మర్చిపోలేను రాంబాబూ."

"భళేవోడివే మంగరాజూ!"

ఆ జూన్ రాత్రి పదింటిదాకా ఎదురుచూపులు చూసిన మంగరాజు, 'ఎంతకీ రాటంలేతేంటితను?"

సువేగా బండేసుకునా చెల్లూరు శివాలయం దగ్గరకెళ్తే ఒకటే చీకటి. మనిషన్నోడే లేడా శివాలయంలో. ఇదేంటనుకుంటా గుడి అరుగుమీద పడుకున్న ముసిలోడ్ని లేపడిగితే, "ఆ సుబ్బన్నపంతులుగారమ్మాయి పెళ్లి నిన్న రాత్రే అయిపోయింది గదా?" అన్నాడు.

ఆ మల్లీశ్వరి గోదారవతలున్న అత్తోరి ఊరు చాగల్లు వెళ్లిపోయిందని తెల్సింది మంగరాజుకి.

మనిషన్నోడితో మాటాడ్డం మానేసినా మంగరాజు పిచ్చోడైపోయేడు. మొదట్నుంచీ మాకర్థంగానీ మనిషి ఇప్పుడు మరీ అర్థం కాలేదు.

*

ఆ అమావాస్య అర్ధరాత్రి ఆ చెల్లూరు వంతెన మీద ఆత్మహత్య చేసుకున్నాడా దొమ్మేటి మంగరాజు.

తర్వాతెప్పుడో పుట్టింటికొచ్చిన మల్లీశ్వరికి మంగ రాజు గురించి మొత్తం తెల్సి మామూలుగా షాకవ్వ లేదా మనిషి.

"అతను నాకు దూరంగా తిరుగుతుంటే భళే గున్నాడీ మనిషీ అనుకున్నాను. పోనుపోను ఇష్టపడ్డాను కూడా. అయితే, ఇంత గొప్పగా ప్రేమించేడా నన్నూ?... ఈ ముక్క ముందే తెల్సుంటే ఎప్పుడో అతని దగ్గర కొచ్చేసి భార్యనయిపోయి వుండేదాన్నే," అంటుంటే కన్నీరొచ్చేసినియ్యా మల్లీశ్వరి కళ్లలోంచి.

తెల్సిన మనిషైన ఆ దొమ్మేటి మంగరాజు స్టోరీ నలా గుర్తు చేసుకుంటుంటే రాత్రి తొమ్మిది దాటింది.

ఆకలేస్తుందన్నాడా రామరాజు.

ఈలోగా తలుపు చప్పుడు. ఎవరా అని వెళ్లి తీస్తే... ఆ గాలికొండపురం రైల్వేగేటు ప్రొడ్యూసరు సుబ్రమణ్యం రాజుగారు.

షాకైపోతా ఆ మనిషిని చూసి, "ఇన్నాళ్లు ఏమై పోయేరండీ???" అన్నాను.

ఎటో చూస్తా నవ్వేసినాయన, "అసలు జరిగింది మీకు చెప్పడానికే వచ్చేను," అన్నాడు.

"అదిగాదండీ మద్రాసులో ఆ లతామంగేష్కర్ గారు పాటలు పాడేసేకా వూళ్లో పనుందంటా వెళ్లి పోయిన మీరు ఇప్పుడా రావడం?" అన్నాను.

"మీరింకో పన్లో పడ్డారుగదా అనేసి నేనింకో పని మీదెళ్లేను. ఇప్పుడు నేనొచ్చింది ఒక సస్పెన్స్ మేటరు మీకు చెప్పడానికి," అన్నారా రాజుగారు.

"సస్పెన్సా?... ఏంటీ??" అన్నాను.

"అప్పుడే ఎందుకూ నే చెప్పేకా మొదలవ్వుద్ది లెండీ మీ అసలు కంగారు. అవునూ... మా అనకాపల్లి ఎప్పుడొస్తారూ... పక్కనే?" అన్నారు.

"పని మొదలైందిప్పుడే గదా? వెళదాం. ఏదో సస్పెన్సన్నారు?"

"చెపుతాను. ఏదో డిస్కషన్లో ఉన్నట్టున్నారు?" అన్నాకా రామరాజుని ఆయనకి పరిచయం చేసి మా రామచంద్రపురం మనిషైన ఆ దొమ్మేటి మంగరాజు కథ చెప్పేను.

మనసు పెట్టి మొత్తం కథ విన్నా సుబ్రమణ్యం రాజు, "బాగుంది... మంగరాజులాంటోడు నిజంగా ఉండొచ్చుగానీ సినిమా హీరోగా పనికిరాడు," అన్నారు.

"ఎందుకు పనికిరాడు?"

"దూరాన్నించి ఆ అమ్మాయిని చూస్తా ఆరాధిం చేడు, బాగుంది. ఆ పిల్లకి పెళ్లని తెలిసేకా కూడా ఆడిలో ఏ చలనం లేకపోతే ఎలాగా? అసలా మనిషి మనసులో ఏముంది? రేపొద్దుట మనం తీసిన సినిమా చూసిన ప్రేక్షకుడు అడిగితే ఏం చెపుతాం? మా వూళ్లో ఉన్నాడీ మనిషంటే ఎంతవరకూ కన్విన్సవుతారు జనం? అసలా మంగరాజు అనే కేరెక్టర్ మల్లీశ్వరితో వున్న అవసరంతో బయటపడితేనే గదా డ్రామా డెవలప్ అయ్యేది?" అంటా ఆగి, "ఇప్పుడు తీస్తున్నది ఈ స్టోరీయేనా?" అన్నారాయన.

"ఆ స్టోరీ వేరులే," అంటా మహర్షి కథ కూడా చెప్పేను.

మొత్తం విన్న రాజుగారు, "ఈ మహర్షిలాంటోళ్లు ఎక్కడబడితే అక్కడ ఉంటారననుగానీ యూత్ మొత్తా



నికి నచ్చుతాడు. మౌనరాగం సినిమాలో కార్తిక్‌లాం టోడ్ని హీరోగా పెడితే ఎక్కడికో వెళ్లిపొద్ది సినిమా," అనేటప్పటికి సమ్మెట పైకెత్తి నెత్తి మీదేసినట్టైంది నాకు.

కళ్లు మూసుకుని అలాగుండిపోయిన నా భుజ మ్మీద చెయ్యేసి కుదుపుతా, "నేను చెప్తున్నాను చూడండి, ఈ మహర్షి కేరెక్టర్ని భలేగా ఇష్టపడతారు కుర్రకారు. అయితే, మంచి హీరో పడాలి."

మూసుకున్న నా కళ్లు ఇంకా తెరవలేదు.

ఈలోగా మా మధ్యలోంచి కదిలినా రామరాజు, "ఇప్పుడు చెప్పిన మహర్షి కథలో ఆ తిలక్ కేరెక్టర్ మామూల్దికాదు. చలం కథల్లో కేరెక్టరు. ఇంకో యాం గిల్లో ఈ కథకి హీరో తిలక్కే అనిపిస్తున్నాడు," అన్నాడు.

"అలాగా... అయితే, ఆ కేరెక్టర్ని సెంటర్ చేసి కథ చెప్పు," అన్నాను.

ఐదునిమిషాలు కళ్లు మూసుకు తెరిచిన ఆ రామరాజు, "కథ చెప్పలేను. నువ్వు చెప్పిన తిలక్ సీన్లు మట్టుకే రిపీట్ చేస్తాను," అంటా మొదలెట్టేడు.

సుచిత్ర, ఎస్సై తిలక్‌ల పెళ్లి ఖాయమైపోయింది. శుభలేఖలు ఎవరెవరికి పంచిపెట్టాలో వాళ్ల కానిస్టే బుల్స్‌కి చెపుతుంటే దూసుకుంటా ఆ స్టేషన్లోకొచ్చేసిన మహర్షి, "ఎస్సై తిలక్‌గారూ?" అన్నాడు.

"నేనే," అన్నాడు తిలక్.

" నా పేరు మహర్షి. మీతో కొంచెం పర్సనల్‌గా మాటాడాలి. ఒక నిమిషం అలా బయట బీచ్‌లో కొస్తారా?" అన్నాడు.

అతను మాటాడే తీరూ అదీ కొంచెం తేడాగా ఉన్నట్టు గమనించిన తిలక్ కుర్చీలోంచి లేచేడు.

ఇద్దరూ బీచ్‌లో కొంచెం దూరం నడిచేకా ఒక చోటాగిన ఆ మహర్షి, "అసలు మీ ముందు ఇలా మాటాడొచ్చోలేదో... చాలా డెలికేట్ పొజిషనండీ నాది..." అంటా కొంచెం ఇదవుతుంటే, "పర్వాలేదు. ముందు నేను పోలీసోడ్నన్న సంగతి మర్చిపోతే, విషయం దానంతట అదే బయటకొస్తుంది..." అన్నాడు తిలక్.

అలాగే అన్నట్టు తలూపినా మహర్షి మాటలు కాస్త కూడబలుక్కుంటా, "నాకు మీ శుభలేఖ అందింది," అన్నాడు.

కొంచెం షాకయిన తిలక్, "నేను పంపించేనా?" అన్నాడు.

లేదన్నట్టు తలాడిస్తా కిందున్న ఇసకలోకి దూకిన మహర్షి, "సుచిత్ర పంపింది," అన్నాడు.

"మీరు సుచిత్ర ఫ్రెండా?" అడిగేడు తిలక్.

కాదన్నట్టు తలూపుతా ఆ నీలం సముద్రం దూరాల్లోకి చూస్తా, గొంతులో స్థాయి తగ్గించిన మహర్షి, "ప్రేమికుడ్ని," అన్నాడు

తన ప్రియురాలికి కాబోయే భర్తయిన తిలక్, మహర్షినే చూస్తున్నాడు. అతని స్థానంలో వున్న ఇంకో పోలీసాఫీసరెవరన్నా ఇక్కడున్నప్పుడు, ముక్కూ మొకం తెలీనోడెవడో వచ్చి నీ కాబోయే పెళ్లాం నా ప్రియు రాలు అని చెపితే ఆడీడ్ని ఏంచేసేవాడోగానీ, ఈ తిలక్ మట్టుకి ఏం కదలకుండా ఆ మహర్షి ముఖంలోకే చూస్తున్నాడు.

గొంతు కాస్త సవరించుకున్న మహర్షి, "ప్లీజ్. మీరు అఫెండ్ అవ్వొద్దు.... నేనా మనిషిని మనసారా ప్రేమించాను. సుచిత్ర లేకుండా బతకలేను. నన్ను అర్థం చేసుకోండి. మీరీ పెళ్లి చేసుకోవద్దు. ప్లీజ్... నేను మాటల్లో చెప్పలేకపోతున్నానుగానీ సుచిత్ర నాక్కా వాలి," అంటా కళ్లు మూసుకుని పాఠంలాగ అప్ప జెప్పేసేడు.

"సుచిత్ర మిమ్మల్ని ప్రేమిస్తుందా?" అడిగేడు తిలక్.

"లేదండి ద్వేషిస్తుంది. ఆ ద్వేషాన్ని ప్రేమగా మార్చుకుందామని.. ఏనాటికైనా..."

ఆగమన్నట్టు అరచెయ్యి చూపించిన తిలక్, "అయితే, మీది వన్ వే ట్రాఫిక్... సుచిత్రని నేను చేసు కోను. దాంతో మరొకడ్ని చేసుకుంటుంది తప్ప ఇష్టం లేని మిమ్మల్ని మాత్రం చేసుకోదు గదా?" అన్నాడు.

చాలా వైల్డ్‌గా రియాక్టయిపోయిన మహర్షి, "నేనుగాకండా మరొకడా? నో... నేనెవడ్నీ చేసుకో నివ్వను," అన్నాడు.

పల్చగా నవ్విన తిలక్ "మిమ్మల్ని చూస్తుంటే జాలేస్తోంది," అన్నాడు.

"కదూ? ఆ జాలితోనూ సానుభూతి చూపిం చండి," అంటూ తెగ ఆవేశపడిపోతున్నా మహర్షిని ఎంత కూల్ చేద్దామన్నా అవ్వకుండా రెచ్చిపోతున్నాడు. మాట వినని తిలక్ మీద కక్ష పెంచేసుకుని పెళ్లి ఆపే ప్రయత్నాలు చాలా చేసేడుగానీ కుదర్లేదు.

చీకట్లో వాళ్లింటి ముందా తిలక్ బైక్ ఆపుతుంటే కత్తితో దూకి ఫైటింగ్ లాంటిది చేసి పొడిచెయ్యబో తుండగా తలుపు తీసినా సుచిత్రని చూసి వెళ్లి పోయేడు.

దాడిచేసినా మహర్షి మీద జాలి కలిగింది. ఆ మహర్షి మానసిక పరిస్థితి మీద కొంచెం అనుమానం కలిగిన తిలక్, అరెస్టూ కేసుల్లాంటివి పెట్టి అతన్ని డిస్టర్బ్ చెయ్యకుండా సైలెంట్‌గా వుండిపోయేడు.

ఆ సుచిత్ర శరీరంగానీ ఇంకేంగానీ ఇష్టపడని మహర్షి, దొంగలా వాళ్లింట్లోకి దూరి కొన్ని అడుగుల దూరంలో ఆ సుచిత్రని కూర్చోబెట్టి గుళ్లో దేవతని చూస్తున్నట్టు అలా చూసి చూసి చివరికెప్పుడో ఏ మాట్లాడకుండా వెళ్లిపోతున్నాడు.

నా ఆలోచనలకి మళ్లీ చలంగారి దగ్గరే బ్రేకు పడింది.

'నన్ను నీ జ్ఞాపకంలో ఉంచుకోడానికి నేను చేసిందేముంది?'

'నీ ప్రపంచం నా మనసులో మాటల్ని అల్లు తోంది. వాటికి గానాన్ని కలుపుతోంది. నీ ఆనందం, ప్రేమలో నువ్వు నాకిచ్చేసుకుని నీ సంపూర్ణ మాధుర్యాన్ని నాలో అనుభవిస్తున్నావు.'

గీతాంజలి తెలుగు అనువాదంలో ప్రేమ గురించి ఇలా ఎన్నెన్ని గొప్ప గొప్ప విషయాలు రాసేడా మహానుభావుడు!!

కోటానుకోట్ల ఆలోచనల్తో తన గుండె తట్టుకోలే నంత బరువైన భారాన్ని మోస్తున్న స్నేహితుడి కోసం రమణ, తిలక్కూ ఆ సైకాలజిస్ట్ కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చున్నారు.

"చాలా డిస్టర్బ్ అయిన తను మానసికంగా అల జడికి గురవుతున్నాడు. ఇదే ఎక్కువైతే ఆత్మహత్య చేసు కునే పరిస్థితులకి దారి తియ్యొచ్చు. లేదా పిచ్చివాడై పోవచ్చు. అతను నార్మల్ కండిషన్‌కి రావాలంటే మందుల్తో గాకండా మనసుతో వైద్యం చెయ్యాలి. అది చేసే శక్తి ఒక్కరికే ఉంది..."

"ఎవరికి డాక్టర్?" అడిగేడు తిలక్.

"ఎవరి మీదైతే తన మనస్సు చంపుకోలేకుండా ఉన్నాడో ఆ అమ్మాయి..."

"అయితే.. తప్పకుండా ప్రయత్నిస్తాను డాక్టర్."

"ప్రయత్నించాల్సింది మీరు కాదండీ ఆ అమ్మాయి..."

"ఆ అమ్మాయి నా భార్య డాక్టర్."

ఆ తిలక్‌నే అలా చూస్తుండిపోయిన డాక్టర్‌కి, 'ఇతను మనిషా లేక మహనీయుడా?' అన్న అను మానం కలిగింది.

విషయం చెప్పి ఒప్పించడానికి చాలా అవస్థలు పడ్డ ఆ తిలక్, "నాతో ఏదో చెప్పాలని చాలా అవస్థలు పడుతున్నారు. ఏంటండీ?" అనా భార్య సుచిత్రతోనే అని పించుకుని, బతిమాలించుకున్నాకా, "మొన్న నేనూ రమణా డాక్టర్ని కలిస్తే, ఆ మహర్షి మెంటల్ కండిషన్ చాలా బేడ్‌గా వుందని చెప్పాడు. ఒక్క నీతో స్నేహం తప్ప ఈ ప్రపంచంలో మరేదీ అతన్ని మామూలు స్థితికి తీసుకురాలేదన్నాడు. కాబట్టి అతనికి మనం సాటి మనుషులుగా సహకరిద్దాం," అంటూ సుచిత్ర ముఖం లోకి చూసేడు.

ఆమె కళ్ల నిండా నీళ్లు.

వాటిని చూసినతను, "సారీ సుచిత్రా! నీకు కన్నీళ్లు తెప్పించి బాధపెడుతున్నాను," అన్నాడు.

నవ్వుకుంటూ వాటిని తుడిచేసుకుంటున్నా సుచిత్ర, "ఇది బాధతో వచ్చే కన్నీళ్లు కాదండీ. ఆనందం తోనూ గర్వంతోనూ వచ్చే కన్నీళ్లు. తన భార్యని ప్రేమించి, పిచ్చోడైపోయిన ఒకతన్ని మామూలు మనిషిని చెయ్యడానికి ఇంతగా తాపత్రయపడుతున్న మీరు మామూలు మనిషి కాదండీ. మీలాంటి పరిపూర్ణ మైన వ్యక్తిని భర్తగా పొందినందుకు ఉబికి వస్తున్న ఆనందబాష్పాలండీ ఇవీ. ఏవండీ పదండీ... మీరన్నట్టే చేద్దాం..." అంటూ లేచింది సుచిత్ర.

రమణతోపాటు తన ఇంటికొచ్చిన మహర్షికి ఎదురొచ్చిన తిలక్ నవ్వుతా వెల్‌కమ్ చెపుతుంటే, అరకులో వెన్నెల్లా నవ్వుతా టీ కప్పులతో వచ్చిన సుచిత్ర, "మహర్షీ" అని పిలవడంతో అతని ముఖం మామూలు కాంతితో వెలగలేదు.

ఆ పిలుపులో అంతకు ముందెప్పుడూ తెలియని ప్రేమనీ ఆప్యాయతనీ అనురాగాన్నీ అతనాక్షణంలో అనుభవించేడు.

తను ప్రేమించిన అమ్మాయి... తనని విపరీతంగా ద్వేషించిన అమ్మాయి.. మహర్షి పేరు పెట్టుకున్నందుకు కనీసం మనిషిలా అయినా ప్రవర్తించు అని నిక్కచ్చిగా నిస్సంకోచంగా తెగ్గొట్టేసిన అమ్మాయి, అలా పిలవడం మహర్షికి ఒక కొత్త అనుభూతి.

లోయల్లోకి జారిపోతున్న ఆ మహర్షికి నేనున్నానని చేయి అందించినట్టనిపించిందా పిలుపు.

ద్వేషం నుంచి పుట్టిన తాత్కాలికమైన అనుబంధం అది. ఈ సంకెలని తెగిపోనివ్వకు అని చలంగారు తన అక్షరాలతో వేడుకున్నట్టుంది అతని మనసు ఆ క్షణంలో.

తన మాట మన్నించిన భార్యని చూస్తున్న తిలక్ కళ్లల్లో కృతజ్ఞతతో చూస్తున్నాడు. కొన్నిసార్లా మహర్షితో కలుపుగోలుగా ఉండలేక కాస్త ఇబ్బంది పడ్తున్నా భార్యని కళ్లతోనే బతిమాల్తున్నాడు. సుచిత్ర సమక్షంలో పరమానందంగా గడుపుతున్నా మహర్షిని చూస్తున్న తిలక్ ముఖంలో సంతోషం మామూలుగా లేదు. దూరం నించి గమనిస్తున్న మానసిక వైద్యుడు శేషగిరి రావుగారు, తిలక్ చేస్తున్న కృషినీ త్యాగాన్నీ మా గొప్పగా మెచ్చుకుంటా ఎక్కడన్నా ఎన్నిసార్లన్నా చెప్పొచ్చు. అసలెక్కడుంటారీ తిలక్‌లాంటోళ్లు అనుకుంటున్నాడు మాటిమాటికీ. ఇంకోపక్కనించా రమణ కూడా. చలం రాసి ప్రింట్ చెయ్యడం మర్చిపోయిన కేరెక్టరీ తిలక్ అనుకుంటా అదే ఆ మహర్షికి చెబుతున్నాడు. నిశ్శబ్దంగా వింటున్న మహర్షిలో చెప్పలేనంత మార్పు.

ఆవేళ ఇంటికొచ్చిన మహర్షితో, "నిన్ను చూస్తుంటే నా ఆనందం మామూలుగా లేదు," అన్న తిలక్ అపుడే సుచిత్ర తెచ్చిన టీ అందిస్తా, "దు:ఖం పంచుకుంటే తగ్గిపోతుంది. ఆనందం పెంచుకుంటే పెరిగిపోతుంది. నువ్వెప్పుడూ ఆనందంగా వుండాలి మహర్షీ," అన్నాడు.

"కవి హృదయమా?" ఖాళీ కప్పుల్ని అందుకుంటా అంది సుచిత్ర.

"నిజం చెప్పడమే కవిత్వం అయితే ఇది కవిత్వమే సుచిత్ర... ఈయన చెప్పినవన్నీ నిజాలే. ఆ నిజాల్నే నేను అనుభవిస్తున్నాను," అన్నాడు మహర్షి.

నవ్విన తిలక్, "ఒక మంచి మిత్రుడితో గడుపుతున్న ఆనందం నాకూ ఉంది," అన్నాడు.

ఇంకక్కడ నించి తిలక్ గురించే ఆలోచిస్తున్న మహర్షి మనసునిండా ఆ తిలక్కే అవహిస్తున్నాడు. ఇంకోపక్కనించి ప్రాణమిత్రుడైన రమణ కూడా తిలక్ గురించే చెపుతున్నాడు. దాంతో ఎప్పుడు ఎక్కడ ఆలో



చించినా తిలక్ వచ్చేస్తున్నాడా మనసులోకి.

కొడవటిగంటి కుటుంబరావుగారు అన్నట్టు, 'ప్రేమ ఎప్పుడు ఏ బలి కోరుతుందో ఎవరూ చెప్పలేరు.'

మహర్షి ప్రేమ అతన్నే బలికోరింది. తన ప్రేమకి తన జీవితాన్నే మానసికంగా బలిచ్చేస్తున్న మహర్షిని బలిపీఠం నుంచి తప్పించడానికి రమణలాంటి ఓ స్నేహితుడూ, తిలక్ లాంటి బయటి వ్యక్తీ ప్రయత్నం చేయడంతో ఆ ప్రాణం బయటపడింది. అంతకు మించి అతని ప్రేమ గెలిచింది. ప్రేయసే అతని గుండెకైన గాయానికి మందు రాసింది.

ఆవేళ భీమిలి బీచ్‌లో పరిచయమైన ఆ అమ్మాయి పేరు గమ్మత్తుగా వుంది. "ఏదీ ఇంకోసారి చెప్పండి," అన్నాడు.

నవ్విన ఆమె, "సువార్త," అని చెప్పింది.

"అసలీ పేరు గల మనిషిని చూడ్డం ఇదే మొదటిసారి... ఏ వూరు మీది?" అన్నాడు.

"విశాఖపట్నం..."

దాంతో రోజూ ఆ సువార్తని కలుస్తున్న మహర్షికి ఆ మనిషిలో ఆ తిలక్కే కనిపించడంతో ఎక్కువ ఆ మనిషితోనే గడుపుతున్నాడు.

మహర్షిలో వస్తున్న ఆ మార్పుని చూస్తున్న వాళ్లంతా, 'అందుక్కారణం ఒక్క తిలక్ తప్ప ఇంకెవరూ మరెవరూకాదు,' అంటూ నమస్కారం పెడ్తున్నారు.

"నిజమే... ఆ తిలక్ నిజంగా మహనీయుడే అన్న విషయం మీదే మిగతా కథ మలుపులు తిరుగుతా నడిచి అతని ద్వారా వచ్చిన పెద్ద మలుపుతో కథని ఎండ్ చెయ్యాలి," అన్నాడు.

విన్న నేను, "నువ్వా తిలక్‌ని సెంట్రల్ కేరెక్టర్ చేసి కథ చెపుతావనుకున్నాను," అన్నాను.

"నే చెప్పలేనుగానీ ఆ తిలక్ చుట్టూ కథ అల్లి ఒక పతాక సన్నివేశం క్రియేట్ చేస్తే చాలా బాగుంటుందని నా తాపత్రయం," అన్నాడు.

చేస్తే బానే వుంటుందనిపించడంతో వాళ్లెళ్లి పోయేకా ఆ తిలక్ గురించే ఆలోచిస్తున్నాను.

చివరకు మిగిలేది నవలతో సాహితీలోకాన్ని ఊపేసిన బుచ్చిబాబుగారో మాటన్నారెక్కడో.

"కావల్సినప్పుడు అందని ప్రేమకంటే తీవ్రంగా కాల్చివేసే జ్వాల మరొకటి ఉంటుందా?"

మహర్షిది అదే ఆవేదన. అతనా మంటల్లోనే కాలిపోతున్నాడు. ఆ మంటల్లోంచి మహర్షిని కాపాడ్డానికి ప్రయత్నం చేసిన తిలక్ గొప్పవాడేగదా! అల్ప మనస్కుడైన ఇంకెవరైనా అయ్యుంటే మహర్షిని దుర్మార్గంగా చూసేవాడేమో.

నిజమే ఒక ప్రధానమైన కేరెక్టర్ లేకుండా కథ వుండదు. సత్యజిత్ రే రాసిన ఆ చిన్న నవలలో ఫతిక్ చంద్‌ది ఎంత మంచి వేషం? దొంగలున్నారు జాగ్రత్తలో ఆ శేషమ్మ? మంత్రసానిలో నాయిక? బైరాగిలో ఆ అడుక్కునే గొడ్డోడు? అసలుకొస్తే పాలగుమ్మి పద్మరాజుగారి ఎదురుచూసిన ముహూర్తంలో శాంత?

ఈ మహర్షి కథ రాసిన సత్యంగారికి తిలక్ కేరెక్టర్ని గుర్తుచేసి ఒక కథ రాయమని గొడవ చెయ్యాలి.

ఇలా మధ్యమధ్యలో అనుకుంటానే విశాఖపట్నంలో ఆ మహర్షి సినిమా షూట్ మొత్తం ఫినిష్ చేసేకా మద్రాసు వెళ్లేం.

పోస్ట్ ప్రొడక్షన్ పన్లు జరుగుతున్నప్పుడల్లా ఆ తిలక్ కేరెక్టర్ గుర్తుకొస్తానే వుంది.

రీరికార్డింగ్ జరగడానికి ముందు, "ఒక పాట చేరిస్తే బావుంటుంది," అంటూ పదో రీల్లో ఒక ప్లేస్ చూపించి, ఒక అద్భుతమైన ట్యూన్ చేయిస్తే, వెన్నెల కంటి రాసేరు. బాలుగారు పాడేరు. కానీ, దాన్ని షూట్ చెయ్యలేదు. దాంతో పాటని కేసెట్లో చేర్చలేదు... చివరికొస్తే నా దగ్గర కూడా లేదా పాట.

రిలీజై తేడాగా ఆడిన ఆ మహర్షి పాటల గురించి మా గొప్పగా మాటాడేరు జనం. ఇళయరాజాగారు మా గొప్పగా చేసినా పాటగానీ ఉండుంటే ఇంకెంత బాగుండేదో అనుకుంటా చీకటి పడ్తున్న ఆ అమావాస్య సాయంత్రం బిసెంట్‌నగర్ బీచ్‌లో నడుస్తున్నప్పుడు పరిచయమైన ఆ మలయాళీ అమ్మాయిని, "నీ పేరేంటి?" అన్నాను.

"సువార్త," అంటూ నవ్వింది.

ఐపోలేదింకా...




# రంగురాళ్ల కల

* ధీరజ్ వేముగంటి

కొన్ని కొన్నిసార్లు కొంత కొంతమంది అడక్కుండానే కొన్నికొన్ని చెప్పేస్తారు. అందులోనా ముసలివాళ్లు మరిన్ని చెబుతారు.




ఏ వయస్సుకి మనుషులని ముసలివాళ్లని అన వచ్చో మరి. ఈయనకి మాత్రం డెబ్బై డెబ్బై ఐదు ఏళ్లు ఉంటాయేమో. చలికాలంలో పొడిబారిపోయిన చర్మాన్ని హాయికై గోక్కుంటూ ఉండగా అతని మనస్సులో మెదిలే ఆలోచన అదొక్కటే. తను ఎప్పుడు పుట్టానని. ఈమధ్య ఈ ప్రశ్న మరీ ఎక్కువగా వేధిస్తుంది. మెదడులోని నరాలన్నీ అనుభవాల బరువులు మోస్తూ తలంతా భారంగా అనిపిస్తుంటే ఈ ఒక్క ప్రశ్న మాత్రం పళ్లన్నీ జివ్వుమన్నట్టు గుచ్చుతోంది. ముసలాయనకి ఆ నొప్పి నిజంగా అలానే ఉంటుంది. అలాంటి ఆలోచనలని, నొప్పులని పక్కన పెడితే, చలికాలమైనా ఎండాకాలమైనా ఆయన దినచర్య ఒక లాగే ఉంటుంది. సంవత్సరానికి ఒక్క నెల రోజులు తప్ప ఆయన జీవితం రోజువారీ దినచర్యని దూరం నుంచి చూసినట్టే ఉంటుంది. ఆ ఒక్క నెలకి ఆయన కో ఫ్లైట్ టికెట్ ఉంటుంది. గుజరాత్ తీరాన ఖంబాత్ అనే తన స్వగ్రామానికి.

## 2

ఆయన రోజువారీ జీవితం గురించి మాట్లాడా లంటే ఆయన నిద్ర లేచే దగ్గర మొదలుపెట్టాలి. నిద్ర లేచే విధానం దగ్గర మొదలుపెట్టాలి. గాఢనిద్రలో అటు పక్కకి జరిగినట్టే ఉంటుంది ఆయన లేవడం. నిద్రకి వేకువకీ మధ్య కుదరని సంధిలాగ ఉంటుంది ఆయన నిద్రావస్థ. ఇద్దరు మాత్రమే పట్టే మంచంలో ఆయన దిండు దుప్పటీ లేకుండా పడుకుంటాడు. మరో పక్క, సగం శరీరం చావుకి వదిలేసిన భార్య. ముసలాయన లేచే సమయానికి ఇంట్లో ఎవ్వరు లేచి ఉండరు.

ఆయన రూమ్ నుంచి బయటకొచ్చి ఎడమ వైపుకి తిరుగుతూ ఉంటే మనవడు-మనవరాలు ఇద్దరు ఆడిపడేసిన బొమ్మలు హాల్లో చలనం లేకుండా చూస్తుంటాయి. అటు నుంచి వంటింటికి వెళ్లి, పొయ్యి అంటించడం దగ్గర మొదలవుతుంది ఆయన రోజు. ఇంతకిమించి ఆయన గురించి చెప్పమని అడిగితే ముసలాయన కొడుకు జీవితం అవసరం అవు తుంది. ఒకే కొడుకు. ఆ కొడుక్కి ఐ.వీ.ఎఫ్ పద్ధతిలో పుట్టిన కవలలు. ఆ కొడుక్కి ఉన్న ఒకరో ఇద్దరో స్నేహితులు ఏ శనివారపు సాయంత్రమో చాయ్ కోసమైవస్తే దానితోపాటు చిరుతిళ్లు పట్టుకొచ్చి, వంటా వార్పు అన్నీ తానై చూసుకొని, పిల్లలకి స్కూళ్లు నడిచి నన్ని రోజులు పొద్దునా మధ్యాహ్నం స్కూల్ బస్సు కోసం ఎదురుచూడడం ముసలాయన జీవితం.

ఉదయమైనా మధ్యాన్నమైనా బస్సు వచ్చే పది హేను నిమిషాల ముందరే రోడ్డు మీదకి వచ్చేస్తాడు. వాళ్ల ఇంటి నుంచి పిల్లల బస్సు ఆగే చోటు ఆమడ దూరమే. ఫుట్‌పాత్ అంటూ లేని రోడ్డుకి ఎడమపక్క, కుడిపక్క వరస ఇళ్లు. ముసలాయన ఎడమపక్కకి నడుస్తాడు. పది అడుగులు వేసిన తరవాత భూమి నుంచి మొలిచిన పెద్ద బండరాయి. అది దాటుతున్న సమయానికి అక్కడే ఓ ఇంట్లో పని చేసుకుంటున్న కొంతమంది దిన కూలీలు ముసలాయనని చూసి, 'హే అమిగోస్. . .' అని పలకరిస్తారు. ముసలాయన గొంతుకు చుట్టుకున్న స్కార్ఫుని సవరించుకుంటూ 'ఊ... ఊ...' అని బదులిస్తాడు. అది దాటిన తరవాత వచ్చే ఇంటి ముందు పెద్ద పైన్ చెట్టు. అక్కడకి మూడడుగుల దూరంలో ఓ పెద్ద ఒంటరి స్తంభం.



*ధీరజ్ కాశ్యప్ వేముగంటి యువ కవి, కథకుడు. తెలుగు సాహిత్యలోకంలో ఒక కొత్త మెరుపు. తన కథలు, కవితలు, మ్యూజింగ్స్‌లతో 'క్షణికాలు' పుస్తకంగా ప్రచురించారు. నివాసం ఒహాయో రాష్ట్రంలోని సిన్సినాటి.*

దానికి ఆనుకొని గాల్లోకి చూస్తుంటాడు. వేరే పిల్లల తల్లితండ్రులో, అమ్మమ్మ తాతలో వచ్చి నిల్చుంటారు. బస్సు పది నిముషాలు ఆలస్యమైతే ప్రతీ ఒక్కరిలో అసహనం అటూఇటూ కదులుతుంది. వీళ్లూ కాళ్లు కదుపుతూ రోడ్డు అంతా గాలిస్తారు. అలాంటి సమయాల్లోనే, 'బస్ ఆల్వేస్ లేట్...!' అని నవ్వుతాడు ముసలాయన.

రోడ్డుకి ఆవల దూరంలో, షాపింగ్ మాల్ అంత పెద్ద భవంతి. ఆసుపత్రిది. అపుడప్పుడు భారీ గద్దె ఏదో వాలుతున్నట్టే అనిపించి, కిందికి వచ్చేకొద్దీ పెద్దదై ఒక హెలికాప్టర్ వచ్చి ఆసుపత్రి భవనం మీద దిగుతుంది. దాని రెక్కలు పూర్తిగా ఆగనిదే చుట్టూరా మనషులు అలజడి. ఉరుకులు పరుగులు. పిల్లల పికప్ కోసమై వచ్చిన మనుషుల్లో ఒక విషాదమౌనంలా ఏదో అలుముకుంటుంది. కొంచంసేపట్లో రెక్కలు కూడా ఆగి అంతా సద్దుమణిగి మామూలైపోయే సమయానికి పక్కన ఎవరు ఉంటే వాళ్లతో ముసలాయన అడిగే ప్రశ్న-

"క్రిస్మస్ టైం... నో లైట్స్?" అని ఆసుపత్రి భవనాన్ని చూపిస్తూ.

**3**

ఒకప్పుడు దైవభక్తి ఉండేది ముసలాయనకి. భార్యకి పక్షవాతం వచ్చి వంటిల్లు కొత్తమనిషిని కోరడంతో పక్కకి తప్పిపోయిందా భక్తి. విస్కీ అంటే కూడా అంతే ఇష్టం ముసలాయనికి. పాత హిందీ పాటలతో పాటు విస్కీ అంటే ఇంకాస్త ఎక్కువ ఇష్టం. ఒక్కో గ్లాస్ పోసుకుని పాటలు వింటూ జీవితం పెట్టిన బాధలన్నీ ఎవరితో పంచుకోకుండా ఒక్కడే కన్నీళ్లు కారుస్తాడు. తొమ్మిది గంటల వార్తలు చూసే కొడుకు ముసలాయన వైపు చూసి,

"ఆ చాలు ఇక! డాక్టర్ వద్దన్నాడు," అంటాడు.

మాట మాట్లాడకుండా, 'ఇంతే,' అని చిన్న సైగ చేస్తాడు ముసలాయన.

"బహుత్ మెహనత్... బహుత్ మెహనత్... సబ్ గయా," అని అంటూ చేతులకి లేని దుమ్ముని చప్పట్లు కొట్టినట్టు దులుపుకుంటాడు.




'పావం పెద్దాయన...' అని అనుకుంటారు ఎవరన్నా ఉంటే. అక్కడ ఎవ్వరు ఉండరు. వార్తలు, కొడుకు తప్ప. పిల్లలు నిద్రలో. కోడలు వేరే ఇంట్లో.

తన వొంట్లో సత్తువ ఉన్న రోజుల్ని గుర్తు చేసుకుంటాడు. దేశమంతా తిరిగిన రోజుల్ని కళ్ల ముందు ఆడించుకుంటాడు. సికింద్రాబాద్-హైదరా బాద్ వేరు వేరు అని నిజాన్ని గుర్తు తెచ్చుకుంటాడు. తెలుగు నేలలో చాలా డబ్బుంది అని

రంగురాళ్లని, ముత్యాలని కళ్ల ముందుకి తోడుకుంటాడు. అంతకుముందు పుల్లైసులు అమ్మి, దానికి ముందు పకోడీలు కట్టి అలిసిపోయిన రోజులు క్షణకాలం మెరుస్తాయి. చూపు మందగించినట్టే మనస్సు మొద్దుబారింది. కష్టాలని పెద్దగా పట్టించుకోడు. విస్కీ లిమిట్ అయి పోయి మెదడు ఇంకొంచం కోరుతుంది. వార్తల వైపు నుంచి చిటికెల చప్పుడు, చప్పట్ల సౌండు వినబడుతుంది. "ఛలో... దుకాణ్ బంద్," అని కొడుకు దెప్పుడు.

"ఖతం చే... ఖతం చే... ఉట్ట్..." అని అదుముతాడు ఆఖరిసారి.

**4**

నలభై ఏళ్ల కిందట గుజరాత్ తీరాన రంగురాళ్లు అమ్ముకున్న రోజులు కళ్లముందు తిరుగుతాయి ముసలాయనికి. అవ్వే ఆలోచనలతో మంచం ఎక్కుతాడు. నలభై ఏళ్ల వెనకటి జీవితం కలలతెర పరుస్తుంది రాత్రిమీద. మందు మత్తు రక్తమంతా కలియదిరిగి మెదడుకి ఊహారెక్కలని అంటిస్తుంది. సికింద్రాబాద్ రైల్ ఎక్కి ఓరుగల్లు పోతాడు. ఎడ్లబండెక్కి రాళ్ల సీమకి చేరిపోతాడు. మోహన్‌కుమార్ బండి దిగగానే రత్నాలసీమ రంగురంగులై నవ్వుతుంది. అప్పుడే పుట్టిన ఓ బిడ్డని చూడడానికి రాజావారు వస్తున్నారని వీధులన్నీ వార్తలు వినబడుతున్నాయి. చూడడానికి మామూలు బిడ్డలానే ఉన్నా పుట్టినప్పుడు నుంచి నవ్వుతున్నాడట. 'నువ్వే మా కల్కివి...' అని కొందరు, 'నువ్వే మా కోనేటి రాయుడవు...' అని ఇంకొందరు నిశ్చయించుకున్నారు. 'నువ్వేనా మా కన్నయవి?' అని ఓ స్త్రీ అడగగా కాలి బొటనవేలిని నోట్లో పెట్టుకుని నవ్వాడట. వేల ఏళ్లుగా లోపల నుంచి తోడేస్తున్న ప్రాకృతిక ఒత్తిళ్లని నిభాయించుకోలేక స్తన్యం పట్టింది ఆ ఆడది. ఇక అక్కడ నుంచి బిడ్డని కన్న ప్రతీ తల్లి పైటచాటున పాల రుచిని చూసాడా బిడ్డడు. పెళ్లి కాని కన్యలు కూడా వరసకట్టారు. 'అచుత్యుడు వీడు... ఆలోకాల బిడ్డ వీడు... పుట్టకుండానే జన్మెత్తినాడు...' అని ఊయల పాటలు కట్టబడుతున్నాయ్. ఆ ఇంటి అరుగు, ఆ వీధి ప్రాంగణం అంతా మనుషులతో కిక్కిరిసిపోయింది. వీధులన్నీ దుమ్ముదుమ్మెత్తిపోయినాయ్. పూర్వజన్మ సంబంధం ఏదో ఉన్నట్టు, అర్థం కానీ భాష అర్థాలన్నీ అర్థమైపోయినట్టు గమ్మత్తు గమ్మత్తుగా అనిపిస్తుంది మోహన్‌కుమార్‌కి. తిరిగిన ప్రతీచోటా, కలిసిన ప్రతి మనిషిని, 'కేం ఛే... కేం ఛే...' అని పలకరిస్తున్నాడు. ప్రతి నవ్వు విసిరిన ప్రతీ మనిషికి 'మజా మా... మజా మా...' అని బదులిస్తున్నాడు చేతులు వెనక పెట్టుకుని. రాజావారి అతిధినన్న గర్వంతో, అది తన ఒక్కడికే దక్కిన అదృష్టమనే లీవితో, అది ఎవ్వరికి తెలియదనే కొంటెదనంతో వీధులన్నీ కలియదిరిగాడు. తిరిగి తిరిగి దాహమేయగా ఒక ఇల్లు కనపడితే తలుపు తట్టాడు. 'దాహం...' అని నీళ్లు కావాలన్నట్టు సైగ చేసాడు. తలుపు దగ్గరే ఆగమని ఆ ఇంటి మనిషి లోపలికెళ్లి, నెత్తిన పైట సవరించుకుంటూ కుండపట్టుకుని వచ్చి దోసిలి పట్టమంటుంది. జన్మజన్మలకి గుర్తుండిపోయే అంత రుచిగా ఉంటాయి ఆ నీళ్లు. నీళ్లు తాగుతుంటేనే స్ఫురణకొస్తుంది ఇది జీవితాల అంతాల వరకు గుర్తుండే రుచి అని. కుండ మొత్తం వంపేసరికి రంగురాళ్లన్నీ దోసిలి నిండుతాయి. కారుతున్న ఆఖరి నీటిబొట్లని నెత్తి మీద చల్లుకొని, రంగురాళ్లని బొడ్లో దోపుకున్నాడు మోహన్‌కుమార్. దాహం తీరిన ఆనందంలో, ఆ ఆనందం దాటిన ఏదో అకారణ మహదానందంలో వీధులెంబడి తిరిగాడు దినమంతా. దినపు ఆఖరి వెలుగులన్నీ పడమర దిక్కున ఆకాశంలోకి పీల్చుకోబడుతున్నాయి. సంధ్యా సమయాన ఇల్లు గుర్తొచ్చి ఇంటిబాట పడుతుంటే మనస్సులో ఆనందమంతా తరుగుతున్నట్టే అనిపిస్తుంది. ఆనందం ఆఖరి క్షణాలని తెలుస్తూనే ముసలాయన నిద్రలో నుంచి మూలిగి, మంచం మీద నుంచి లేచి కూర్చున్నాడు. కాళ్లు అంతా తిమ్మిరెక్కినట్టై ప్యాంటు పైకి జరిపి గోక్కున్నాడు. ఎండుబారిన చర్మాన్ని గోక్కుంటే వచ్చే రాపిడికి పుట్టిన వేడైన హాయి


కాసేపు ఊరటనిచ్చింది. కానీ, ఇంకొంచం సేపటికి ఆ తిమ్మిరి ఒళ్లంతా పాకింది. నరాలన్నీ కరెంటు తీగలన్నట్టు హాయైన నొప్పిని జరాజరా ప్రసరించాయి. ఒళ్లు బిగుసుకుంది. కండరాలు గట్టిపడి ముడతలు పడ్డ చర్మం అంతా వెనక్కి లాగబడింది. మెల్లిగా నిద్రలోకి జారుకున్నాడు.

## 5

అది శాశ్వత నిద్ర. ముసలాయన చనిపోయాడు. గుండెపోటు వచ్చి వెళ్లిపోయాడు. ఆఖరి నిమిషాల్లో శరీరం మొత్తం చల్లబడింది. ఎక్కడ నుంచి పుడుతుందో తెలియని చలికి భార్య మీద కప్పి ఉన్న బెడ్ షీట్ లాగేసుకున్నాడు. చివరి నిమిషంలో శరీరం అంతటా మునుపెన్నడూ చూడని కొత్త శక్తి ఏదో అమాంతం పైకి లేచినట్టయింది. తట్టుకోలేక పక్కనున్న భార్య చేయి పట్టుకున్నాడు గట్టిగా. పక్షవాతంతో సగం జీవితం పైన సగం శరీరంలో చలనం లేని ఆవిడకి తెలియలేదు.

## 6

ఆయన చనిపోయిన తారీకుకి ప్రపంచమేమి ఆగిపోలేదు. ఓ మనిషిని వదుల్చుకుంది అంతే. 'హే అమిగోస్...' అని ముసలాయనని చూసి నవ్వే మెక్సికన్స్ కూడా ఆయన గురించి వాకబు చేసిందేమి లేదు. కవలలు ఇద్దరు అలానే పెరిగి పెద్దవుతూ కాలం తిరుగుతుంది. హెల్త్ హైజీన్ లెక్చరర్‌వల్ల క్లాస్‌లో ఆడపిల్లలు రజస్వల అవ్వడం చర్చ రాజుకుంది. 'యు డిడ్ నాట్ గెట్ యువర్ ఫస్ట్ మెన్సస్ యేట్...?' అనే ప్రశ్న చెల్లి ఒళ్లంతా గుచ్చుకుంది. దినమంతా ముభావంగా గడిపింది. వాళ్లు రోజు దిగే చోటే స్కూల్ బస్స్ దింపింది ఇద్దర్ని. తెలియని లోటేదో వెంటాడుతున్నట్టే ఉండింది ఆ పిల్ల మనసంతా. ఇంటికి నడుస్తుంటే ఆ బండ మీద కూర్చుండిపోయింది కాసేపు తాతని గుర్తు చేసుకుంటూ. పైన్ చెట్టుకు ఆనుకొని నిల్చున్న అన్న కూడా ఏమి మాట్లాడక గమ్మునుండిపోయాడు. చెల్లి మొహంలో బాధకాని వెతుకులాటని, వెతుకులాటని దాటిన ఖాళీతనాన్ని చూస్తూ తాతని గుర్తుచేసుకున్నాడు ఓ క్షణం...



# ONE OF A KIND, WORLD-CLASS
## VILLA PROJECT AT THE MOST EMERGING
### LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.

JUST **7 KMS** FROM IT HUB




**₹3.1 cr*** onwards

Possession by **April 2024**

62 High-end villas

Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.

11 Acres, 73% Green & open spaces

Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch

32,000 sq. ft. clubhouse

Play areas & Outdoor fitness station

*T&C Apply

Scan the code to download our brochure

For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com

VILLAASAM
BY
AUGMENTED REALTY

సీరియల్-4

# వెన్నెల్లో ఆడపిల్ల



**యండమూరి వీరేంద్రనాథ్**

ఇద్దరి మధ్య చాలాసేపు నిశ్శబ్దం. దాన్ని చీలుస్తూ ఆమె అన్నది: "మీకో విషయం చెప్పాలి రేవంత్. ముందు చెప్పకూడదనే అనుకున్నాను. కానీ చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా ఇప్పుడు చెప్పేస్తాను. రేవంత్...! నేను ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో చదువు పూర్తి చేసుకుని మొన్నే ఇండియా వచ్చాను. చాలా పలుకుబడీ, డబ్బూ ఉన్న నాన్నగారికి ఒక్కతే కూతుర్ని. తన అల్లుడు పెద్ద అంతస్థులో ఉండాలనీ, కూతురు ఫారిన్‌లో సెటిల్ అవ్వాలనీ ఆశ. కానీ నా ఆశ వేరు. గోదారి తిన్నెల మీద కృష్ణశాస్త్రి పాట పాడుకుంటూ ప్రకృతిని ఆస్వాదించాలన్నది నా అభిరుచి. ఒక తెలివైన భర్తకి గృహిణిగా మనదేశంలో, మన తెలుగుగడ్డ మీద కన్ను మూయాలన్న కోర్కె. ఆ విషయమై నాకూ నాన్నకీ గొడవ. చివరికి నాన్నగారు, 'సరే నువ్వే వెతుక్కో,' అన్నారు. 'నాకు తెలిసిన వాళ్లందరూ బిజినెస్ మాగ్నెట్స్ అబ్బాయిలు. తెలివితేటలూ, అందం వరకూ అయితే పర్లేదు కానీ, వాటితోపాటు అమాయకత్వమూ, భావుకత్వమూ అంటే కష్టం. నా ఉద్దేశ్యంలో అలాటి అబ్బాయిలెవరూ ఈ భూమ్మీద దొరకరనే అనుకుంటున్నా,' అన్నారు. అంతేకాదు, అలాంటి అబ్బాయిని ఎవర్నయినా చూపిస్తే ఆ అబ్బాయినే బహుమతిగా ఇస్తానన్నారు. ఇంకో మాటలో చెప్పాలంటే నా పెళ్లి కొడుకుని నేనే వెతుక్కోవాలన్నమాట. దాన్ని ఛాలెంజ్‌గా తీసుకున్నాను. కానీ నాన్నగారు చెప్పింది అక్షరాలా కరెక్టని తొందర్లోనే తెలిసిపోయింది. అందమూ, తెలివితేటలూ, అమాయకత్వమూ, భావుకత్వం కాదుకదా... ఇందులో కనీసం మూడు ఉన్న అబ్బాయి ఎవరూ దొరకలేదు. ఓడిపోతున్నా అని అనుకుంటున్న సమయంలో గవర్నర్‌గారి పార్టీలో మిమ్మల్ని చూడటం జరిగింది. ఎవరితోనూ కలవకుండా దూరంగా ఒంటరిగా నిలబడ్డ మిమ్మల్ని చూసి, 'ఎవరీ అందమైన ముద్దపప్పు,' అనుకున్నాను...."

**జరిగిన కథ**

చదరంగంలో రష్యన్ ఆటగాడిపై గెలిచిన రేవంత్, స్వదేశానికి తిరిగి వచ్చాక, అతడిని అభినందిస్తూ ఓ అమ్మాయి ఫోన్ చేస్తుంది. పేరడిగితే కొన్ని క్లూలు ఇచ్చి కనుక్కోమంటుంది. పేరు కనుక్కోలేకపోయిన అమ్మాయి ఈసారి ఫోన్ చేసి తన ఫోన్ నెంబరు కనుక్కోమని క్లూ ఇస్తుంది. కానీ రేవంత్ నెంబరు కూడా కనుక్కోలేకపోతాడు. ఆ అమ్మాయిని రేవంత్ 'వెన్నెల్లో ఆడపిల్ల' అని పిలుస్తాడు. ఈసారి ఆ అమ్మాయి ఇచ్చిన క్లూతో ఫోన్ నెంబరు కనుక్కుని, ఆమె హోటల్ హరిప్రియలో ఉందని అక్కడికి వెళ్లిన రేవంత్ ఒక హత్య కేసులో ఇరుక్కుంటాడు. పోలీస్ స్టేషన్‌లో రేవంత్‌ని విడిపించిన ఆ అమ్మాయి సారీ చెపుతుంది.

వింటూన్న రేవంత్ మొహం ఉక్రోషంతో ఎర్రబడింది. ఆమె చెప్పుకుపోతోంది. "కోపం తెచ్చుకోకండి. మిమ్మల్ని చూడగానే నేను అనుకున్న మొదటి మాట అది. కాని అంతలోనే ఎవరో మీరు పెమన్స్‌లా ప్రొడక్ట్సు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అని చెప్పారు. కొంచెం ఆశ్చర్యపోతూ ఉండగా, మీరు చదరంగంలో భారతదేశ ప్రతినిధి అని ఇంకెవరో చెప్పారు. నా సమవుజ్జీ దొరికాడని నాకు తెలిసిపోయింది."

రేవంత్ ఉలిక్కిపడి, "ఏమిటి మీరంటున్నది," అన్నాడు.

"నాన్నగారికి చెప్పాను రేవంత్. నేనిష్టపడిన కుర్రాడు ఎవరైనా ఆయనకి పర్లేదు. అందులో మీరు ఆయనకి మరీ నచ్చారు."

"దిసీజ్ ఇడియాటిక్. మీరూ, మీ నాన్నా ఇష్టపడి కొనుక్కోవడానికి నేనేమన్నా బజార్లో దొరికే వస్తువునా? ముందసలు 'నేను' ఇష్టపడాలి కదా!"

"మీకు ఉక్రోషం చాలా ఎక్కువనుకుంటానే," నవ్వింది. "...మరీ సగటు ఆంధ్రదేశపు అబ్బాయిలా మాట్లాడుతున్నారు. ఇక్కడ పెళ్లిచూపుల్లో 'అమ్మాయి నచ్చిందా' అని అబ్బాయినే అడుగుతారట. అమ్మాయి ఒప్పుకోలు కన్నీటి తుడుపేనట."

"ఈ రోజుల్లో అలాకాదు. కాలం మారిపోయింది. అమ్మాయిలకి ఓ పట్టాన మేము నచ్చటంలేదు."

"నేను మీ హక్కుల్ని కాదనటం లేదు రేవంత్. కానీ ముందు మిమ్మల్ని చూసింది నేను. చూసి ఇష్టపడ్డాను. అందుకే ప్రపోజ్ చేస్తున్నాను. తప్పేమన్నా ఉందా?"

అతడు వెంటనే జవాబు చెప్పలేకపోయాడు. అవునటానికి అహం అడ్డొస్తోంది. కానీ దాన్ని తొందర్లోనే జయించి, "తప్పులేదు," అన్నాడు. "...కానీ నేను మిమ్మల్ని చూడకుండా ఏం చెప్పగలను! అఫ్‌కోర్స్ నాకు తండ్రి లేడు. నా తల్లితో చెబితే కాదనదు. సంతోషిస్తుంది కూడా. కానీ... కానీ..." ఇంకేం చెప్పాలో తెలియలేదు.

"మీ ఉద్దేశ్యం అర్థమైంది. పెళ్లిచూపులు లేకపోయినా, కనీసం కలుసుకోవటమైనా జరక్కపోతే ఎలా అని మీ ఉద్దేశ్యం. అంతేగా?"

రేవంత్ మాట్లాడలేదు. అతడి మౌనాన్ని అంగీకారంగా తీసుకుని ఆమె కొనసాగించింది. "ఈ పెళ్లిచూపుల్ని చూస్తే నాకు నవ్వొస్తుంది. ఫుల్ సూట్‌లో బిగుసుకుపోయి కూర్చొన్న పెళ్లికొడుకూ, సిగ్గుతో భూమిలోకి తల పాతేసుకున్న పెళ్లికూతురూ... ఇద్దరూ కలసి జీవితమంతా కలిసి ఉండాలన్న నిర్ణయాన్ని మూడు నిముషాల్లో తీసుకుంటారు. ఎంత నిరర్థకమైన తతంగం ఇది?"

"అంటే విదేశాల్లోలాగా డేటింగ్ ఉండాలా?"

"అమ్మో. అది మరీ దారుణం. మన వాతావరణంలో తొందరగా శృతిమించే ప్రమాదం ఉంది."

"పెళ్లికి ముందు ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలి. కానీ వాళ్లు కలుసుకోకూడదు. భలే చిత్రమైన స్థితి. ఇది ఎలా సాధ్యం అవుతుంది?"

"ఇలా."

షాక్ తగినట్టు స్థబ్దుడయ్యాడు.

"సరిగ్గా నేను అనుకున్న చోటికే వచ్చారు మీరు. ఇలా ఫోన్ ద్వారా సాధ్యం అవుతుందిగా. ఎందుకు సాధ్యంకాదు?" తాపీగా అన్నది. "...లేకపోతే ఉత్తరాల ద్వారా సాధ్యం అవుతుంది."

ఈ లాజిక్ అతడిని ముగ్ధుణ్ణి చేసింది. తనని వాదనలో పెట్టి ఎక్కడికి తీసుకెళ్లాలో అక్కడికి తీసుకెళ్లింది. ఈమె క్వాలిఫికేషన్ తను ముందనుకున్నట్టూ లెఖ్ఖలు, తెలుగు అయ్యుండదు. లాజిక్ అయ్యుంటుంది. లేకపోతే తప్పకుండా పాలిటిక్స్ అయి ఉంటుంది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"

ఆలోచన్ల నుంచి తేరుకుని, "ఏంలేదు," అన్నాడు రేవంత్.

"ఇలా నా అంతట నేను ప్రపోజ్ చెయ్యడం మీకు చులకనగా కనబడుతోందా?"




"లేదు లేదు," అన్నాడు రేవంత్ కంగారుపడి. "నిజంగా లేదు. పోతే మొగవాణ్ణి అవటంవల్ల అన్వయించుకోవటానికి కష్టపడుతున్నా. మీరు చేసింది చాలా మంచిపని. మీ నాన్నగారికి చెప్పి పెళ్లిచూపులు అరేంజ్ చేసి ఉంటే, మీరన్నట్టూ మూడు నిముషాల్లో మన వివాహం జరిగిపోయి ఉండేది."

"అర్థం చేసుకున్నందుకు థాంక్స్."

"కానీ నాకు అర్థం కానిది ఒకటే. ఇప్పుడు ఫోన్‌లో మాత్రం నా గురించి అన్నీ కరెక్టు వివరాలు

ఇస్తానని నమ్మకం ఏమిటి? ఉదాహరణకి మీకు 'భావకుడు' అంటే ఇష్టం. నేనెక్కడో కీట్స్ పద్యాలు సంపాదించి మీ మెప్పు కోసం ఫోనులో చదివి వినిపించవచ్చుగా."

అట్నుంచి నవ్వు. "మీరలా చెయ్యరు రేవంత్. నేను భావకవిత్వం గురించి చెప్పగానే మీరు కనీసం కీట్స్ గురించి మాట్లాడగలిగారు కదా. అది చాలు."

అతడు దాని గురించి పట్టించుకోకుండా, "మీకేమిటి నమ్మకం!" అని రెట్టించి అడిగాడు.

కొంచెంసేపు నిశ్శబ్దం. "మీ గురించి ఏమీ తెలుసుకోకుండా ఏదో పార్టీలో చూసేసి, దానికి 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' అని పేరు పెట్టేసి ఇలా ఫోన్లు మొదలు పెట్టానంటారా?" ఆమె కంఠం స్పష్టంగా ధ్వనించింది. "జీవితాన్ని నేను చాలా కాలిక్యులేటెడ్‌గా తీసుకుంటాను రేవంత్. దయచేసి దీన్ని మీరు గర్వం అనుకోవద్దు. మిమ్మల్ని నేను చూసినప్పటి సమయానికీ, నేను ఎన్నుకోబోయే వ్యక్తి నాకు తగినవాడే అన్న నిర్ణయానికి రావటానికీ మధ్య రెండు నెలల టైము గడిచింది. ఈ టైములో మీ గురించి అంతా తెలుసుకున్న తర్వాతే ఫోన్ చేశాను."

"పత్తేదారు పని చేశారన్నమాట."

"అంత మాట అనకండి."

"తప్పేముంది లెండి. వస్తువు కొనేముందు లేబిల్ చూస్తాంగా."

"ప్లీజ్ రేవంత్."

"నేను చెప్పినదానిలో తప్పేముంది?" అంటూ రేవంత్ ముందుకు వంగి, "సరే. చెప్పండి. నా గురించి మీరు ఏం తెలుసుకున్నారు?" అని కుతూహలంగా అడిగాడు.

"అంతా."

"అంటే?"

"మీ అభిరుచులూ, అలవాట్లూ, వ్యక్తిత్వం వగైరా. అంతా చెప్పాలంటే చాలా టైమ్ పడుతుంది."

"పర్లేదు. చెప్పండి. ఖాళీగానే ఉన్నాను," అన్నాడు. ఆ అమ్మాయి ఏం చెబుతుందో అని అతడికి ఆత్రంగా ఉంది. తన తండ్రి ఏం చేసేవాడు... తాము ఎంతమంది సంతానం... ఆస్థి... తన జీతం... జీవితం... ఆ వివరాలన్నీ చెబుతుంది అనుకున్నాడు. కానీ ఆమె వివరణ మరోలా సాగింది.

"మీరు చాలా సెన్సిటివ్ రేవంత్! ఎంత సెన్సిటివ్ అంటే ఎవరైనా మీకు సాయం చేయబోయినా ఆ సాయాన్ని పొందటం మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవడంగా భావిస్తారు. అందువల్ల మీరు బైటవారికి మీ చుట్టూ గిరి గీసుకుని బ్రతుకుతున్నట్టూ కనిపిస్తారు. మిమ్మల్ని అర్థం చేసుకోవటానికి చాలా ఓర్పు కావాలి. జీవితాశయాన్ని ఎప్పుడూ ఎత్తులో ఉంచుకోవటం, దాన్ని సాధించటం కోసం నిరంతర కృషి చెయ్యటం, వీటితోనే సరిపోతుంది కాబట్టి 'మామూలు ఆనందాల' జోలికి మీరు పోరు. మీతో జీవితాన్ని పంచుకోబోయే భాగస్వామికి అదొక్కటే కష్టం. అయితే మీకెప్పుడూ కోపమూ, విసుగు రాదు కాబట్టి అది అదృష్టం. ఏ వాతావరణంలోనైనా, ఏ పరిస్థితులోనైనా చొచ్చుకుపోయి దాన్ని మీరు మీకు అనుగుణంగా మార్చుకుంటారు. అందుకే అదోరకమైన వికర్షణీయమైన స్టయిల్ మీది. డబ్బు విషయంలో చాలా కరుగ్గా ప్రవర్తిస్తారు. ఖర్చు పెట్టే ప్రతీ పైసాకీ మార్షల్ థియరీ ఆఫ్ మార్జినల్ యుటిలిటీ లెక్క కడతారు. ఈ ప్రపంచంలో మీరు ప్రేమించే ఏకైక వ్యక్తి మీ తల్లిగారు. మీ దినచర్యలో చదరంగం అయిదు గంటల పాటు ఎలా పాలు పంచుకుంటుందో, గంట పాటు మీ తల్లిగారితో గడపకపోతే అలా ఏదో కోల్పోయినట్టూ బాధపడతారు. ఉద్యోగం విషయంలో మీరు జస్ట్ ఎబౌ ఏవరేజి. అంతే. మీ దృష్టి అంతా చదరంగం మీదే. మీ చుట్టూ రోజూ తిరిగే ఆఫీసు అమ్మాయిల పేర్లు కూడా కనీసం మీకు తెలియవు. ఆ విధంగా చూస్తే మీక్కాబోయే భార్య అదృష్టవంతురాలు. పోతే చదరంగం మీ మొదటి భార్య కాబట్టి ఆ కోణంలో దురదృష్టవంతురాలు. పదహారేళ్ల అమ్మాయితో మాట్లాడటం కన్నా చదరంగం బల్ల ముందు కూర్చోవటం మీకు బావుంటుంది. మెదడుకన్నా హృదయా

నికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. మీకేమీ వ్యసనాలు లేవు. అలా అని మీకు లేని అలవాటు లేదు. అన్నిటి కన్నా మీలో నాకు నచ్చిన గొప్ప విషయం జీవితాన్ని మీరు తీర్చిదిద్దుకునే విధానం. జీవితం పట్ల మీకు చాలా నిర్దుష్టమైన అవగాహన ఉంది. ఒక లక్ష్యం కోసం జీవితాన్ని చాలా సిస్టమాటిక్‌గా ఉంచుకోవటం చాలామందికి సాధ్యంకాదు. గత అయిదు సంవత్స రాలుగా మీరెప్పుడూ తెల్లవార్ను అయిదు దాటి నిద్ర పోలేదు. ఇక మీకున్న చెడ్డ అలవాట్లలో అన్నిటికన్నా పెద్దది ఆఫీసుకు వచ్చేముందు అరగంట సేపు ఆడ పిల్లలా అద్దం ముందు కూర్చోవటం."

వింటున్న రేవంత్ మొహం ఎర్రబడింది.

"ఇంకో గుణం ఏమిటంటే మీకు వ్యతిరేకంగా ఏ చిన్నవిషయం విన్నా మొహం ఎర్రబడటం. ప్రస్తుతం అలాగే ఎర్రబడి ఉండటం."

రేవంత్ ఉలిక్కిపడ్డాడు.

ఆమె కంఠం మారింది. "ఇవన్నీ ఎంతో కష్టపడీ, ఖర్చుపెట్టి సంపాదించుకున్న వివరాలు. ఇప్పుడు చెప్పండి. మూడు నిముషాల పెళ్లిచూపులకన్నా ఎక్కువ సేకరించి పెట్టుకున్నానా లేదా?"

రేవంత్ మాట్లాడలేదు. ఏదో అద్భుతమైన దృశ్యాన్ని చూస్తున్నట్టూ, ఒక వినూత్నమైన విషయాన్ని వింటున్నట్టు ఉండిపోయాడు. అసలు ఇదంతా ఎలా సాధ్యమయిందో అతడికి అర్థం కాలేదు.

"చెప్పండి రేవంత్. నేనిలా ఎన్నుకోవడంలో తప్పు లేదనీ, మీకు ఫోన్ చెయ్యటం స్త్రీ సహజమైన సరి హద్దుల్ని అతిక్రమించటం కాదనీ చెప్పండి. మీరిలా మౌనంగా ఉంటే, మీక్కాబోయే స్నేహితురాలు ఇంతలా తెగించటం మీకిష్టం లేదని నేను భావించ వలసి ఉంటుంది..."

"లేదు. లేదు," ఆమె మాటల్ని ఖండించాడు రేవంత్. "నేనింకా షాక్ నుండి తేరుకోలేదు. నాకసలు నమ్మశక్యం కాకుండా ఉంది. నా గురించి ఇన్ని విషయాలు మీరెలా కనుక్కున్నారు?"

"ఆ విషయం ఇక వదిలి పెట్టేద్దాం. చెప్పండి. ఈ అమ్మాయేమిటి? పెద్ద మొగరాయుడిలా నా గురించి అన్నీ వాకబు చేసి మరీ ప్రపోజు చెయ్యట మేమిటి? అని మీకు అనిపించటం లేదుకదా!"

"లేదు," అన్నాడు రేవంత్. "కానీ నేనొక విషయం మాత్రం చెప్పదల్చుకున్నాను. మనం కలుసుకుని నేను మిమ్మల్ని చూశాక నా నిర్ణయం చెపుతాను."

అట్నుంచి ఆమె నవ్వింది. "... అందవికారాన్ని కప్పిపుచ్చుకోవటం కోసం ఇలా ముందే ఫోన్ చేసి, నా తెలివితేటలతో మిమ్మల్ని ఇంప్రెస్ చేయటానికి ప్రయత్నిస్తున్నానని అనుకోవటంలో తప్పులేదు కానీ, నేను మిమ్మల్ని డిస్సపాయింట్ చెయ్యనులెండి."

"ఎందుకంత రిస్కు? మనం వెంటనే కలుసు కుంటే?"

"అమ్మ. ఆశ..." అంది కవ్వింపుగా. "...ఎంతో మందిలో మిమ్మల్ని వెతికి పట్టుకున్నాను. ఇక నన్ను వెతికి పట్టుకునే బాధ్యత మీది."

"ఎలా కనుక్కోగలను?"

"చాలా రీజనబుల్ హింట్స్ ఇస్తూనే వస్తున్నాగా. నెల రోజులు టైమ్ పెట్టుకుందాం... ఈ లోపులో నా మనసులో భావాలు చెప్పుకోవడానికి ఉత్తరాలు కూడా వ్రాస్తాను. నేనిచ్చే హింట్స్ ద్వారా నా ఫోను నెంబరు కనుక్కుంటే ఆరోజే మనం కలుసుకుందాం. కనుక్కోలేకపోతే మాత్రం నాక్కాబోయే భర్త ఇన్ని హింట్స్ ఇచ్చినా కనుక్కోలేకపోయాడే అన్న విచారంతో కలుసుకుంటాను. సరేనా?"

రేవంత్ మొహం ఎర్రబడబోయి ఆగింది. "ఎలా గైనా మిమ్మల్ని పట్టుకుంటా," కసిగా అన్నాడు.

"ఈరోజు పదమూడో తారీఖు. వచ్చే నెల పదమూడో తారీఖు సాయంత్రం అయిదింటి లోపల మీరు నన్ను పట్టుకోలేకపోతే ఓడిపోయినట్లే," అంది.

'పదమూడు,' అనగానే అందులో ఏదో అపశృతి ధ్వనించినా, "సరే," అన్నాడు చాలెంజ్ ఒప్పుకున్నట్టుగా.

"ఈ లోపులో మీరు నన్ను కనుక్కోలేకపోయి నట్లయితే, మిమ్మల్ని ఆహ్వానించటానికి, ఆరోజు

సరిగ్గా అయిదు గంటల ఒక్క నిముషానికి మా కారు మీ ఆఫీసు ముందు ఉంటుంది. అప్పుడిక పెళ్లి చూపులతో సంతృప్తి పడాల్సిందే.''

'నా చదరంగ పరిజ్ఞానం అంతా ఉపయోగించైనా పట్టుకుంటాను,' మనసులో అనుకుని, ''మీరు నన్ను తప్పుదారి పట్టించకుండా అన్నీ సరయిన హింట్సే ఇవ్వాలి,'' అన్నాడు.

''అలా ఎప్పుడూ చెయ్యను. నా ఫియాన్సీ తెలివైన వాడన్న విషయం నిరూపణ అయితే నాకూ మంచి దేగా. మళ్లీ ఇంకోసారి చెపుతున్నా రేవంత్. మీతో దాగుడుమూతలు ఆడాలని నాకెప్పుడూ లేదు. ఇదంతా ఒక సరదా ఆట. కావాలంటే ఇప్పుడే మీకు ఒక మంచి హింట్ ఇస్తాను.''

''ఏమిటి?''

''ఓ వాక్యం చెపుతాను. అందులో మా ఇంటి ఫోను నెంబరు ఉంది. ఆ వాక్యం ద్వారా మా ఫోను కనుక్కోటానికి నెల రోజులు అవసరంలేదు. ఇక మీదే ఆలస్యం.''

రేవంత్ ఆత్రంగా, ''ఏమిటా వాక్యం,'' అని అడిగాడు.

''ఐ ఏట్ నథింగ్ ఫర్ సిక్స్ గంటలు.''

అతడికి అర్థంగాక, ''ఏమిటీ?'' అన్నాడు. ఆమె తిరిగి చెప్పింది. అతడు ఆ వాక్యాన్ని ఇంగ్లీషులో వ్రాసుకుని దాన్నే చూడసాగేడు.

''మీ గురించి ఇంకో విషయం చెప్పటం మర్చి పోయాను. మీరు ఎక్సలెంట్ డ్రైవరు. మీకు ఇంటర్నే షనల్ డ్రైవింగ్ లైసెన్సు ఉంది. అవునా?''

''అవును.''

''బైట వర్షం కురుస్తోందా?''

రేవంత్ కిటికీలోంచి చూసి, ''లేదే,'' అన్నాడు.


''ఇక్కడ కురుస్తోంది. మీరు క్లాక్‌టవర్ దగ్గరికి రండి. నేనూ టాక్సీలో అక్కడికి వస్తాను. మీరు వేగంగా వస్తే నన్ను చూడొచ్చు.''

రేవంత్ రక్తం వడివడిగా ప్రవహించసాగింది. అంతలోనే అనుమానం వచ్చి, ''మీరు అక్కడికి దగ్గర్లోనే ఉన్నారేమో. నేను వచ్చేసరికి వెళ్లిపోతారేమో,'' అన్నాడు.

''మీ డ్రైవింగ్ ప్రావీణ్యత అంతా చూపిస్తే అలా జరగదు. దూరం లెఖ్ఖకట్టే ఉంచాన్లెండి.''

చప్పున ఫోను పెట్టేసి అతడు గాలికన్నా వేగంగా కారు వద్దకు వచ్చాడు. ట్రాఫిక్ రూల్సనీ, జనాన్నీ, దేన్నీ పట్టించుకోలేదు. నుదుటి మీద చెమట ధారాపాతంగా కారుతోంది. గంటకి ఎనభై కిలోమీటర్ల స్పీడుతో డ్రైవ్ చేశాడు. వాహనాల మధ్య నుంచి కారు బాణంలా దూసుకుపోగా సరిగ్గా ఎనిమిది నిముషాల్లో అతడు క్లాక్‌టవర్ చేరుకున్నాడు.

అక్కడ టాక్సీ ఏదీ లేదు. అతడు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. ఇక ఆమె రావటమే తరువాయి. తన డ్రైవింగ్ గురించి తెలియక ఈ పందెం కట్టి ఉంటుంది. రిలాక్స్‌డ్‌గా సీటు వెనక్కి వాలబోతూ ఉంటే దూరం నించి టాక్సీ రావటం కనిపించింది. అతడు నిటారుగా అయి భరించలేని టెన్షన్‌తో అటువైపు చూడసాగేడు. టాక్సీ వచ్చి అతడి కారు ప్రక్కనే ఆగింది. డ్రైవర్ దిగుతున్నాడు. టాక్సీ ఖాళీగా ఉండటం చూసి ఆశాభంగం



చెంది, "ఏవోఁయ్. నీ కారు ఇప్పుడు ఎవరైనా ఎక్కారా?" అని అడిగాడు.

"ఓ అమ్మాయిగారు ఎక్కారు సార్! అదిగో ఆ టైప్ ఇన్స్టిట్యూట్‌లో దింపి వస్తున్నాను."

కారు దిగి ఇనిస్టిట్యూట్‌లోకి పరుగెత్తాడు చువ్వలా రేవంత్. లోపల నాలుగైదు మిషన్లున్నాయి కానీ, స్టూడెంట్సు ఎవరూలేరు. ప్రొప్రైటర్ మాత్రం సీరియస్‌గా ఏదో వ్రాసుకుంటున్నాడు.

రేవంత్ హతాసుడై బైటకొచ్చేసరికి టాక్సీ వెళ్లిపోతోంది. కనీసం ఆమె రూపురేఖలైనా కనుక్కుందామని రేవంత్ మళ్లీ లోపలి వెళ్లాడు. ఈ అలికిడికి యజమాని తలెత్తి చూశాడు. "ఇప్పుడెవరైనా అమ్మాయి లోపలికి వచ్చిందా సార్?" అని ఆత్రంగా అడిగాడు. రేవంత్ మాటలు అతడు విన్నట్టు లేదు. శూన్యంలోకి చూస్తూ గంభీరంగా, "వచ్చేవాళ్ల కోసం విప్లవం ఆగదు. వెళ్లేవాళ్ల కోసం యుద్ధం ఆగదు. అది సంఝాయుట కోంస్ఫూర్త కీకీయమాన ఘూత్కాహ్గతం. అది నిరంతరం. నిష్కోష్కం. ఇంక్విలాబ్ జిందాబాద్," అని తల వంచి తిరిగి వ్రాసుకోవటం మొదలుపెట్టాడు.

రేవంత్ అదిరిపడ్డాడు. తరువాత అనుమానం వచ్చి తల వంచి చూస్తే అతడు పదం క్రింద పదం వ్రాసుకుంటూ పోవటం కనపడింది. వ్రాస్తున్నది వచన గేయం అని అర్థమైంది. ఆ ప్రపంచం నుంచి అతడిని ఎలా బైటకు తీసుకురావాలా అని ఆలోచించి, తను కూడా గంభీరంగా, "నీ రక్తం ఎరుపు- నా రక్తం ఎరుపు - ఎరుపూ ఎరుపూ కలిస్తే మెరుపు," అన్నాడు.

ఆ మాటలకి ఆ బట్టతల మనిషి ఓ క్షణం అయోమయంగా చూసి, ఆ పై ఎగిరి గంతేసినంత పని చేశాడు. పెన్ను మూసి పక్కనబెడ్తూ, "చెప్పు బ్రదర్, నీకేం కావాలి?" అని అడిగాడు.

"ఇప్పుడొక అమ్మాయి మీ ఇన్‌స్టిట్యూట్‌లోకి వచ్చి వెళ్లింది సార్. ఆమె ఎలా ఉంటుంది?" అని అడిగాడు.

అతడి మొహం మారిపోయింది. కటువుగా, "అందానికి విలువలేదు కామ్రేడ్. శ్రామిక శక్తే చివరకు మిగిలేది," అన్నాడు. అంతలో అతడి చూపు తళతళా మెరుస్తున్న రేవంత్ కారు మీద పడింది. "సమసమాజ సౌధానికి గొడ్డలి పెట్టయిన పెట్టుబడిదారీ విధానాన్ని పునాదుల్తో సహా పెకిలించి, వరుస తీసిన గోతుల్లో పాతిపెట్టి, ఆ సమాధుల మీద కార్మికవర్గపు సౌభాగ్యం కోసం నవసమాజాన్ని నిర్మించాలి. బూర్జువా రక్తపు ద్రాక్షసారాను కర్షకుల స్వేదంతో కలిపి జల్లి, వేళ్ల నాగళ్లుగా దున్ని, అన్నార్త పీడిత ప్రజల ఆకలికి ఆశల ఆహారాన్ని పండించే రోజు తొందర్లోనే వస్తుంది కామ్రేడ్!" అన్నాడు.

"అవును వస్తుంది," అన్నాడు రేవంత్. పది లంఖణాలు చేసినవాడిలా ఉన్నాడు.

"కార్లున్నవారి కాలినడక ప్రయాణం కోసం పదండి ముందుకు... పదండి తోసుకు."

"అవును. కారు లేనివాడికి ఎలానూ ఇవ్వలేం. కారు ఉన్నవాడిని కూడా కాలి నడకన నడిపిద్దాం. కారుకీ కారుకీ మధ్య బేకారుగా తిరిగే సామాన్యుడా. నీకు జోహారు. నా కారు చూసి అనుమానపడకు. మాది బెజవాడ. కామ్రేడ్. మా ఊళ్లో సమసమాజం కోరే చాలామందికి ఇలాంటి కార్లున్నాయి. పెద్ద పెద్ద ఇళ్లు కట్టుకుని, మధ్యలో దారికి కార్ల్ మార్క్స్ రోడ్డు అని పేరు పెట్టిన మహనీయులు నివసించే ఊరు అది. కానీ ఎప్పటికయినా విప్లవజ్వాలల్లో అది బ్లేజువాడ అయిపోతుంది."

అతడి మొహం విప్పారింది. "చెప్పు బ్రదర్. నీకేం కావాలి?" అని ఆప్యాయంగా అడిగాడు.

"ఒక అమ్మాయి ఇప్పుడిక్కడికి వచ్చింది. ఎందుకొచ్చింది? వచ్చి ఎటువైపు వెళ్లింది?"

"అవును. చైనా కమ్యూనిజంలా వచ్చింది. రష్యా కమ్యూనిజంలా వచ్చినట్టే వచ్చి ఎందుకో గిర్రున తిరిగి వెళ్లిపోయింది. ఎందుకొచ్చిందో చెప్పకుండా ఎందుకు వెళ్లిపోయిందో తెలీదు. రావటానికీ వెళ్లిపోవటానికీ మధ్య ఉన్నదే పెట్టుబడిదారీ వ్యవస్థ."

రేవంత్ వినటం లేదు. తనని ఫూల్ చెయ్యటానికే ఆమె సుడిగాలిలా వచ్చి వెళ్లిందని అర్థమైంది.

ఇప్పుడనుకుంటే ఏం లాభం? గాఢంగా నిశ్వసించి, "మీరా అమ్మాయిని చూశారా?" అని అడిగేడు.

"చూశాను."

రక్తం వడివడిగా ప్రవహిస్తుంటే, ఆత్రంగా ముందుకు వంగి, "ఆమె ఎలా ఉంటుందో కాస్త వర్ణించు కామ్రేడ్!" అన్నాడు.

"వర్ణించనా?"

"అవును. ఉన్నదున్నట్లుగా."

మరోప్రపంచంలోకి వెళ్లినట్టు అతడు మౌనం వహించి, ఉన్నట్లుండి కన్నీళ్లు పెట్టుకున్నాడు. రేవంత్ కంగారుపడ్డాడు. అంతలోనే అతను సర్దుకుని, "ఆ రోజులు మళ్లీ రావు," అన్నాడు.

"ఏ రోజులు కామ్రేడ్?"

"మా ఆవిడతో కలిసున్న రోజులు."

"ఇప్పుడు లేదా ఆవిడ?"

"ఎదురింటి వాడితో లేచిపోయింది. అప్పట్నుంచే నేను మార్క్సిజానికి అంకితమయ్యాను."

సామాజిక స్పృహ, ఆకలి... ఈ రెండే విప్లవాన్ని సృష్టిస్తాయని అప్పటివరకూ అనుకున్నాడు. సంసార సుఖలేమి కూడా మార్క్సిజానికి ఆశ్రయం ఇస్తుందను కోలేదు. "అంతకుముందు ఏం చేసేవాడివి?" ఓదార్పుగా అడిగాడు.

"వచన గేయాలూ, భావకవిత్వమూ వ్రాసే వాడిని."

"నీ భావకవిత్వపు ఊహాకల్పనకి ఇప్పుడొచ్చిన అమ్మాయి సరిపోతుందా మిత్రమా?" సబ్జెక్టులోకి లాగడానికి ప్రయత్నించాడు.

అతడు కూడా గాఢంగా విశ్వసించి, "ఆ అమ్మాయిని చూశాకే నా పూర్వం రోజులు గుర్తొచ్చాయి కామ్రేడ్. నిజంగా ఆ అమ్మాయి... అవి కళ్లు కాదు. క్యారెట్ ఆకుల దొప్పలు. ఆ ముక్కు... ముక్కు..."

రేవంత్ మళ్లీ గాఢంగా నిశ్వాసించి, "దొండ పండు," అన్నాడు.

"ఆఁ. దొండపండు. పెదవులు... పెదవులు..."

"పోలిక కోసం ఆగకు కామ్రేడ్, అమ్మాయి ఎలా ఉందో చెప్పు. తామరాకులూ, క్యారెట్ ముక్కలూ వద్దు. అందంగా ఉందా లేదా చెప్పు చాలు?"

"అందమా? అసలు అందమే ఆమెని చూసి నేర్చుకోవాలి. ఆ ముక్కు..."

"ముక్కు సంగతి వదిలిపెట్టు బ్రదర్... తెల్లగా ఉందా?"

"తెలుపా? మబ్బు కన్నా, వెన్న కన్నా, క్రింద పడిన ఆ మల్లెకన్నా తెల్లగా ఉంది."

చప్పున క్రిందకు చూశాడు. నేలమీద పడిన మల్లెని చూడగానే గుండె ఝల్లుమంది. ఆమె జడ నుండి జారిన మల్లె...! వంగి జాగ్రత్తగా అందుకుంటూ, "ఇంకా ఎలా ఉంది?" అని అడిగాడు.

"బంగారుబొమ్మ కామ్రేడ్. నా నోటి నుంచి 'బంగారం' అన్న పదం వచ్చినందుకు క్షమించు. కానీ ఆ అమ్మాయి మాత్రం బంగారు బొమ్మే. ప్రార్థన గీతంలా వచ్చింది. మంగళవాక్యంలా వెళ్లిపోయింది. చంద్రబింబంలా మొహం, పోకచెక్కలా నోరు. అన్నిటి కన్నా ముఖ్యంగా ఆ ముక్కు... ముక్కు!"

రేవంత్ ఏడుపు మొహం పెట్టాడు. "ముక్కు సంగతి వదిలిపెట్టు. ఇంకేదైనా విషయం చెప్పు."

"అయితే రష్యాలో," అంటూ అతడు ప్రారంభించేసరికి రేవంత్ బైటకొచ్చేశాడు. కారు స్టార్ట్ చేసి కొద్దిగా ముందుకి పోనిచ్చాడో లేదో వెనుక నుంచి, "ఆగు కామ్రేడ్! ఒక ముఖ్య విషయం గుర్తొచ్చింది," అని దూరం నుంచి వినిపించింది. బ్రేక్ వేసి ఆత్రంగా చూశాడు. అతడు రొప్పుతూ దగ్గరకొచ్చి కిటికీ దగ్గర మొహంపెట్టి, సెన్స్ ఆఫ్ అఛీవ్‌మెంట్ నిండిన కంఠంతో, "ఆ పోలిక ఏమిటా అని కొట్టుకు చస్తున్నాను. గుర్తొచ్చింది కామ్రేడ్. ముక్కు సంపెంగ," అన్నాడు.

*

అతడు ఇంటికి చేరుకున్న కొంచెంసేపటికి ఆమె నుంచి ఫోన్ వచ్చింది.

"నన్నంత దూరం రప్పించటంలో మీ ఉద్దేశ్యమేమిటి? నేనెంత వేగంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చానో తెలుసా? అంత వేగంగా వచ్చినా కనబడలేదంటే...

మీరు అక్కడే ఉండి, కేవలం నన్ను ఫూల్ చేయటానికే రమ్మన్నారన్నమాట. ఇలా అయితే నేను కాదుకదా, బ్రహ్మదేవుడు కూడా మిమ్మల్ని పట్టుకోలేడు. దయచేసి నా సమయం వృథా పరచకండి," కోపంగా అన్నాడు.

"మీతో దాగుడుమూతలు నా ఆశయం కాదని చెప్పానుగా. హింట్స్ ఇస్తూనే వచ్చాను. కనుక్కోలేకపోతే అది నా తప్పా?"

"ఏమిచ్చారు? మీ ఇల్లు ఆ క్లాక్‌టవర్ దగ్గర్లోనే. అందుకే నేను వచ్చేసరికి మీరు వెళ్లిపోయారు."

"నేను వెళ్లలేదు. అక్కడే ఉన్నాను. 'ఆ అమ్మాయి ఎక్కడ ఎక్కింది?' అని టాక్సీవాడిని ఒక్కమాట అడిగి ఉంటే చెప్పేవాడు. అంతకుముందే మా ఇంటి ఫోన్ తాలూకు హింట్ ఇచ్చి ఉన్నాను. ఆ రెండూ కలిపితే మీకు నెంబరు పూర్తిగా వచ్చేసి ఉండేది."

రేవంత్ దెబ్బతిన్నాడు. అయినా తనని తను సమర్థించుకుంటూ, "ఏమో, టాక్సీ డ్రైవర్‌కి మీరు అబద్ధం చెప్పమన్నారేమో," అన్నాడు.

"బయలుదేరే ముందు, 'అక్కడ వర్షం పడుతుందా,' అని మిమ్మల్ని అడిగాను. లేదన్నారు. నేనొచ్చిన టాక్సీని పరిశీలనగా చూసి ఉంటే అది వర్షంలో తడిసి ఉండటం కనిపించి ఉండేది. దాంతో ఆ డ్రైవర్ నిజం చెబుతున్నాడో, అబద్ధం చెబుతున్నాడో తెలిసేది."




"మీరు టైపు ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్నారనగానే ఇంకేమీ ఆలోచించకుండా అక్కడికి పరుగెత్తాను."

"ఒకవేళ టైప్ ఇన్‌స్టిట్యూట్‌లోనే నేను ఉండి ఉంటే, అక్కణ్ణుంచి ఎక్కడికీ పారిపోనుగా. దొరికిన డ్రైవర్ని వదిలిపెట్టి, 'టూ ఇన్ ది బుష్,' కోసం అనవసరంగా టైప్ ఇన్‌స్టిట్యూట్‌లోకి ప...రు...గెత్తారు."

రేవత్ ఓటమి ఒప్పుకుంటున్నట్టు నిజాయితీగా, "నేనంత లోతుగా ఆలోచించలేదు," అన్నాడు.

"పోన్లెండి. ఇంకా ఇరవై ఆరురోజులు ఉన్నాయిగా. చివరిరోజు కనుక్కున్నా మీరు గెల్చినట్టే."

"అవసరం లేదు. ఈ లోపులోనే కనుక్కుంటాను," కసిగా అన్నాడు.

"అంతకన్నా కావాల్సింది ఏముంది?"

"అన్నట్టు చెప్పటం మర్చిపోయాను. మీ గురించి టైప్ ఇన్‌స్టిట్యూట్ యజమాని వర్ణించాడు."

చిన్న నవ్వు. "ఏమని?"

"వర్ణన దేవకన్యకి తక్కువ లెవెల్లో లేదు."

ఆమె కొంచెంసేపు మౌనం వహించి నెమ్మదైన కంఠంతో, "నేను మిమ్మల్ని డిస్సప్పాయింట్ చెయ్యనని చెప్పానుగా రేవంత్ బాబూ!" అన్నది.

"నాకు మిమ్మల్ని వెంటనే చూడాలని ఉంది."

"కనుక్కోలేకపోతే ఇంకా ఇరవై ఆరురోజులు ఆగాలి. ఈలోపులో కనుక్కుంటారనే ఆశిద్దాం. అన్నట్టు మీకు వారానికో ఉత్తరం వ్రాస్తానన్నాగా. ఈరోజే ఒక ఉత్తరం వ్రాసి పోస్టు చేసేను."

రేవంత్ పట్టుదలగా, "ఈ లోపులో నేను కనుక్కో లేకపోతే గదా. కాస్త టైం పడితే అది వేరే సంగతిగానీ, ఈలోపులోనే నా తెలివితేటలన్నీ ఉపయోగించి కనుక్కుంటాను," అన్నాడు.

ఆమె నవ్వింది. "ఈ ప్రపంచంలో తెలివైనవాళ్లు చాలామంది ఉన్నారు కానీ, వాటితోపాటూ సమయ స్ఫూర్తి,

తార్కికజ్ఞానం ఉన్నవాళ్లు తక్కువ. అమ్మాయిలు కోరుకునేది ఆ రెండోది ఉన్నవారిని. తలతిక్కగా ఆలోచించే తెలివైన అబ్బాయిలంటే అమ్మాయిలకెంతో ఇష్టం. ఈ విషయం చాలామంది అబ్బాయిలకి తెలీదు."

"నాకర్థం కాలేదు. తెలివికీ తర్కానికీ తేడా ఏమిటి?"

"ఒక ఇంటి కప్పుమీద పది కాకులు ఉన్నాయి. ఒకడు తుపాకి పేల్చి ఒకదాన్ని చంపేడు. కప్పుమీద ఎన్ని కాకులుంటాయి?"

"ఏమీ ఉండవ్. అన్నీ ఎగిరిపోతాయ్."

"అది మామూలు వాళ్లు చెప్పేది."

"ఒకటి ఉంటుంది. చచ్చిన కాకి."

"కొద్దిగా తెలివైనవాడు చెప్పేదది."

"పదీ ఉంటాయి. తుపాకీ కాల్చిన శబ్దం వాటికి వినబడకపోతే."

"అది అతితెలివివాడు చెప్పేది."

రేవంత్ రోషంతో, "ఇంకేమిటి ఆన్సరు? ఇందులో తప్పేమిటి?" అని అడిగాడు.

"ఇన్ని సమాధానాలు చెప్పటమే తప్పు. సమాధానం చెప్పబోయే ముందు '...దూరం నుంచి కాల్చారా? దగ్గర నుంచా? కప్పు వాలుగా ఉందా? ప్లాటుగా ఉందా?' అని ఆలోచించటమే తర్కం. కప్పు వాలుగా ఉండి దగ్గర నుంచి కాలిస్తే, మరణించిన కాకి క్రిందికి జారిపోయి, మిగతా కాకులు ఎగిరిపోతాయి కాబట్టి ఆన్సరు 'సున్నా'. దూరం నుంచి కాలిస్తే క్రిందికి జారిన కాకి తప్ప మిగతావి సౌండ్ వినపడక అక్కడే ఉంటాయి కాబట్టి, ఆన్సరు 'తొమ్మిది'. కప్పు ప్లాట్గా ఉంటే, దగ్గర నుంచి కాలిస్తే చచ్చిన కాకి 'ఒకటి'. దూరం నుంచి కాల్చిస్తే 'పది'. తార్కికుడు తన ఆలోచనల్లో ఏ విధమైన లొసుగూ ఉంచుకోడు. రేవంత్...! మీరీ పంథాలో ఆలోచిస్తే నెలరోజులు అవసరంలేదు. పదిరోజుల్లో నన్ను కనుక్కుంటారు!"

రేవంత్ అప్రతిభుడయ్యాడు. "మీరేం చదువుకున్నారు?"

నవ్వింది. "ఏం చదువుకున్నాననుకున్నారు?"

"ముందు లెక్కలు అనుకున్నాను. తరువాత ఇంగ్లీషు అనుకున్నాను. ఇప్పుడేమో లాజిక్ అనుకున్నాను."

"ఊహూ ఇవేవీ కావు. మీరు యూనివర్సిటీకి ఫోను చేసి కనుక్కోనంటే చెపుతా."

"కనుక్కోను. చెప్పండి."

"ఫిలాసఫీ! మీరు చెప్పిన సబ్జెక్ట్స్ అన్నీ అందులోంచి వచ్చినవే... బై. నేను పెట్టేస్తున్నాను. రేపు మీకు ఉత్తరం అందుతుంది. బై."

"ఒక్క నిముషం. మీ నెంబరు గురించి ఇంకో హింట్ ఏదైనా ఇవ్వండి. ప్లీజ్."

"ఏ నెంబరు? మా ఇంటి నెంబరా?"

"మీరు 'ఐ ఏట్ నథింగ్' అన్నారే. దాని గురించి."

"సరే అయితే. వ్రాసుకోకుండా వినండి," అని చెప్పసాగింది. "నా ఫోను అయిదంకెల సంఖ్య. మొత్తం అంకెలన్నీ కలిపితే పంతొమ్మిది. మొదటి అంకెకి రెండోది ఎనిమిది రెట్లెక్కువ. చివరి మూడంకెలూ ఒకదాన్నొకటి గుణిస్తే 24గానీ సున్నాగానీ వస్తుంది. మూడో అంకెకి నాలుగో అంకె కలిపి, అయిదో అంకె లోంచి తీసేస్తే రెండు," అని ఫోన్ డిస్కనెక్ట్ చేసింది.

ఆమె ముందు అనవసరంగా కంగారుపడి దెబ్బ తింటున్నాడుగానీ, అతడి లెక్కల పరిజ్ఞానం సామాన్యమైనదేమీ కాదు. ఆమె ప్రశ్న చెబుతూ ఉండగానే అతడు లెక్కకట్టసాగేడు.

మొదటి అంకెకి రెండో అంకెకి ఎనిమిది రెట్లు అనగానే అవి 1, 8 అని తెలిసిపోయింది. చివరి మూడంకెల మొత్తమూ పది. వాటి లబ్ధము ఇరవై నాలుగూ అనగానే అవి 6,4,0 గానీ 6,2,2 గాని అయ్యుండాలని అర్థమయింది. ఆఖరి సంఖ్య అన్నిటి కన్నా పెద్దది కాబట్టి, తేడా రెండు కాబట్టి, ఆ నెంబర్లు 18226 - 18406 18046 ఈ మూడిటిలో ఒకటి.

రేవంత్ ఆలస్యం చేయకుండా వెంటనే ఆ

మూడు ఫోన్లకీ డయల్ చేశాడు. మొదటి నెంబరుకు సమాధానంగా అవతల్నుంచి, "హల్లో," అన్నారెవరో.

"ఇప్పుడో అమ్మాయి అక్కణ్ణించి ఫోను చేసింది."

"అమ్మాయా? అసాధ్యం. ఎవరో ఆడగొంతుతో చేసి ఉంటారు," నవ్వాడు అవతలి వ్యక్తి.

కోపం దిగమింగుకుంటూ, "అంత నిశ్చయంగా ఎలా చెప్పగలరు?" అని అడిగాడు.

"ఇది పిచ్చాసుపత్రి కాబట్టి..." ఫోను పెట్టేసేడు అక్కడి గుమస్తా.

తిట్టుకుంటూ రెండో నెంబర్‌కి చేసేడు. ఓ ఆడ గొంతు తీయగా, "కేన్సర్ హాస్పిటల్ ప్లీజ్," అని పలికింది. టాప్మని పెట్టేసి మూడో నెంబర్‌కి చేసేడు.

ముందో పెద్ద దగ్గు. "హల్లోవ్... ఖు.ఖు... టి.బి. హాస్పిటల్," చేతిలోంచి రిసీవర్ జారిపోయింది.

రేవంత్ క్షణం ఆలోచించాడు. ఆమె మాటలు గుర్తొచ్చాయి.

తెలివైనవాళ్లు ఏ రిస్కూ తీసుకోరు. తార్కికంగా ఆలోచిస్తారు.

తన ఫోన్ దగ్గర ఎవరినైనా పెట్టి మాట్లాడించి ఉంటుందా? ఆ ఆలోచన రాగానే, డైరక్టరీ తీసుకుని, ఆ మూడు ఆస్పత్రుల నెంబర్లూ చూశాడు. అవి 18226, 18406, 18046. కరెక్టే.

అంటే తనే నెంబరు తప్పుగా లెఖ్ఖ కట్టాడన్నమాట!

ఇంకేదో నెంబరు ఉండాలి.

కాగితమూ, కలమూ తీసుకుని పజిల్ సాల్వ్ చేయబోతూ ఉంటే సీతారాం వచ్చాడు. సీతారాంకి నలభై ఏళ్లుంటాయి. మనిషిలో సినిసిజం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. పేరా సైకాలజీ బాగా చదివానని చెప్పుకుంటూ తిరుగుతూ ఉంటాడు. నుదుట బొట్టు, మొహం మీద వెకిలి నవ్వు ఆభరణాలు.

"మిమ్మల్ని ఒక సాయం కోరదామని వచ్చాను సార్!"

"ఏమిటి?" అన్నాడు రేవంత్ తొందరగా అతడిని వదిలించుకునే ఉద్దేశ్యంతో.

"మీరేమీ అనుకోకపోతే మీరు వ్రాసిన పుస్తకం నాకు అంకితం ఇవ్వాలి."

ముందు అర్థం కాలేదు. అర్థమయ్యాక మరింత అసహ్యమేసింది. తన అనుభవాలు, చదరంగంలో తనకు తెలిసిన విషయాలు క్రోడీకరించి, 'చదరంగం ఆడటం ఎలా?' అని ఒక పుస్తకం వ్రాశాడు. ఒక ప్రముఖ సంస్థ ప్రచురిస్తోంది. ఇప్పుడు సీతారాం దాన్ని తనకి అంకితం ఇమ్మని అడగటానికి వచ్చాడు.

అతి కష్టంమీద తనని తాను కంట్రోల్ చేసుకుని, "చూడు సీతారాం! అంకితం అనేది ఇష్టమైన వ్యక్తులకి ఆప్యాయంగా ఇచ్చేది. అంతేకానీ అడిగి పుచ్చుకునేది కాదు. నాకు మరింత కోపమూ, అసహ్యమూ పుట్టి తిట్టక ముందే ఇక్కణ్ణుంచి వెళ్లు," అన్నాడు.

"మీరు నలుగురుకీ తెలిసినవాళ్లు. మీలాంటి వాళ్లు నా గురించి కాస్త వ్రాస్తే నాకూ గుర్తింపు వస్తుంది," బీదగా నవ్వుతూ అన్నాడు. సీతారాం ఆర్టికల్స్ వ్రాస్తూ ఉంటాడు. కీర్తికాంక్ష ఎక్కువ.

"చేతిలో కళ అంటూ ఉంటే గుర్తింపు ఎప్పటికైనా వస్తుంది. ఇలా అంకితాలు 'అడిగి' తీసుకోవటం వల్ల రాదు. వెళ్లు," అన్నాడు.

అతడు కదల్లేదు. జేబులోంచి పది వంద రూపాయలు తీసి బల్లమీద పెడుతూ, "ఇది ఉంచండి," అన్నాడు. ఆ మరుక్షణం కాలర్ పట్టుకుని అతడిని గాలిలోకి లేపుతూ, "రాస్కెల్... నిన్ను... నిన్నూ," అంటూ దింపి, "వెళ్లు, ఇంకెప్పుడూ ఇలా చెయ్యకు," అని వంద రూపాయల నోట్లు అతడి జేబులో తిరిగి కుక్కి, "ఇది ఒకరోజు నా లంచ్ ఖర్చు. మైండిట్. గెటౌట్," అరిచాడు.

సీతారాం బాధపడలేదు. అదే సెల్ఫ్ పిటీ నవ్వుతో, "క్షమించండి సార్!" అని వెళ్లిపోయాడు. రేవంత్ ఫ్యూన్‌ని పిలిచి, "మళ్లీ వీడు ఈ ఛాయలకొస్తే లోపలికి రానివ్వక," అని చెప్పాడు.

గడప దాటగానే సీతారాం మొహంలో నవ్వు మాయమై వికృతంగా మారింది. ఒకసారి తల తిప్పి రేవంత్ గదివైపు చూశాడు. ఆ తరువాత తల పంకించి బైటకు వెళ్లిపోయాడు.

*(ఇంకా ఉంది)*

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co

**+91 98480 16666 +1 424-253-0800**

జ్ఞాపకాలు

* ఎ. జగన్నాథశర్మ

# కాళీపట్నం 'జీవధార' కనుతెరిచిన క్షణం



ఎమర్జెన్సీ రోజులు... ఎంచక్కా యద్దనపూడి సులోచనారాణి బహుమతి కథలూ, ఆదివిష్ణు *కలెక్టరూ! నన్ను క్షమించు* కథలు, గొల్లపూడి మారుతీరావు రోమన్ హాలిడే కథలు చదువుకుంటున్న రోజులు. తెలియకుండానే జీవితం చంకనాకిపోతున్న రోజులు... ఆ రోజుల్లో ఒకరోజు మా అన్నయ్య గణపతిరావు గారు ఓ పాత స్వాతి మాసపత్రికను తీసుకొచ్చి నా చేతికిచ్చారు. దానికి కవర్ పేజీలేదు. చాలా పేజీలు చిరిగి, నలిగిపోయి ఉన్నాయి. ఇందులో ఓ కథ ఉంది జీవధార అని. రచయిత కాళీపట్నం రామారావు మాస్టారు. ఆ పేజీలు చిరగలేదు. చదువు అన్నారు.

చదివాను. కథల్లో అలకలూ, అల్లర్లూ ఉండాలి. ముద్దులూ, ముచ్చట్లూ ఉండాలి. అలరింతలూ, కౌగలింతలూ ఉండాలి. అంతేగాని ఈ కథేమిటి ఇలా ఉంది? నిత్యం వీధికొళాయి దగ్గర జరిగిన గొడవలే ఇవి. వీధికొళాయి దగ్గర నీరు రాకపోతే అక్కడా ఇక్కడా దేవులాడడం చూస్తున్నదే! అనిపించింది. ఏమున్నది ఇందులో అనుకున్నాను. అనుకుంటూనే ఆలోచించాను. ఆలోచిస్తే... జీవధారలోని ప్రతి అక్షరం, ప్రతిపదం, ప్రతి వాక్యం నాకేవేవో కొత్త దృశ్యాలను చూపిస్తున్నట్టనిపించింది. దృశ్యం ఒకటే! కాకపోతే ఎదురు బొదురు అద్దాల్లో వందలు, వేలాది ప్రతిబింబాలు కనిపించినట్టుగా అనేక దృశ్యాలు కనిపించసాగాయి. అరికాళ్లలోంచి ఏదో సెగ

బయల్దేరి గుండెల్లోంచి పాకి, మెదడెక్కి కూర్చున్న దక్కడ.

నీటికోసం కింది తరగతులవారయితే గొడవ పడతారు. కింది మధ్యతరగతివారయితే బతిమలాడు తారు. పొరుగింటివారినీ, ఇరుగింటివారినీ మంచి చేసుకుని, వారికి పచ్చళ్లూ, పొడులూ ఇచ్చి నీళ్లబిందె చంకనెత్తుకుంటారు. నీళ్లబిందె చంకనెత్తుకున్నప్పుడు ఆ ఇంటి మగవాళ్లు ఆడవారిని చూసే చూపులు నాకు తెలుసు. మా పిన్ని కూతురిని పొరుగింటి కుర్రాడు అలాగే చూసేవాడు.

తమకాన్ని తమాయించుకోలేకపోయేవాడు. పిడికిళ్లు బిగించి, దంతాలు గిట్టకరచి నిల్చునేవాడు.

"వాడు నిన్ను అదోలా చూస్తున్నాడే అక్కా," అంటే...

"చూణ్నీరా! కాసేపు చూసుకుంటాడు, పోతాడు. నీళ్లెవరిస్తారు? కొళాయి మనింట్లో లేదుకదా?" అనేది అక్క. అలా అంటున్నప్పుడు అక్క గొంతు జీరపోవడం నేను చాలాసార్లు గమనించాను. బాధపడ్డాను. అదిగో... ఆ బాధని బొమ్మగీసి పెట్టారు కాళీపట్నం మాస్టారు.

ఎలా ఆలోచించాలో కథకుడు చెప్పకూడదురా! ఆలోచించేందుకు అనేక ప్రశ్నలను సంధించాలంతే అనేవాడు మా అన్నయ్య. ఆ మాట జీవధార నిజం చేసిందనిపించింది. గుండెల్లోంచి వస్తున్న అనేక ప్రశ్నలకు సమాధానాలు వెదుక్కుంటూ సాయంత్రం రైల్వేస్టేషన్‌కి వెళ్లాను. మా ఊరిలో సాయంత్రాలు అంతా రైల్వేస్టేషన్స్‌లోనే కూర్చునేవారు. సింగిల్ ట్రాక్. అప్పుడో రైలూ, అప్పుడో రైలూ వచ్చేవి. పెద్దగా ప్రయాణికులు ఉండేవారు కాదు. సాయంత్రం పొలాలమీదినుంచి వచ్చే చల్లనిగాలి కోసం, కబుర్ల కోసం యువతంతా అక్కడే తిష్టవేసేది.

పట్టాలకు అటూ ఇటూ పడిన బొగ్గును పేదింటి పాపలు ఏరుకునేవారు. చిరిగిన జాకెట్లు, చాలీచాలని లంగాలో ఉండేవారు. వారిని కుర్రకారు దొంగ చూపులు చూసేది. నేనూ వారిలో ఒకణ్ణి. నేనేం శుద్ధుణ్ణికాను. కాకపోతే... జీవధార కథ చదివిన సాయంత్రం బొగ్గు ఏరుకునే పాపలను అలా చూడ కూడదనుకున్నాను. నా స్నేహితుడు చూస్తుంటే వద్దన్నాను. వినకపోతే... నెత్తిమీద ఒక్కటిచ్చాను. షాకయ్యాడు వాడు. విస్తుపోయి చూశాడు నన్ను. వద్దంటే వద్దు! అంతే అన్నాను. ఇక అక్కడ కూర్చో వాలనిపించలేదు. లేచి బయల్దేరాను.


ఏదో అసహనం, కోపం, కసి. ఆ రాత్రి నిద్రలేదు నాకు. మర్నాడు అక్క నీళ్లబిందె చంక నెత్తు కుంటుంటే... ఎప్పటిలాగానే పొరుగింటి కుర్రాడు అక్కని చూడసాగాడు.

నేనది భరించలేకపోయాను. చాచిపెట్టి కొట్టా నతన్ని. ఎందుకు కొట్టావని కుర్రాడు అడగలేదు. భయపడి పారిపోయాడక్కణ్ణుంచి.

చిన్న కథలు హ్యాండ్ గ్రెనేడ్ లాంటివి. ప్రయోగిస్తే పాఠకుడు నాలా కదిలిపోతాడనిపించింది. తర్వాత వరుసగా మాస్టారుగారి కథలన్నీ చదివాను. చాలా తెలుసుకున్నాను.

కథలకు ప్రయోజనం ఉంటుందా? ఉండాలా? అనుకునేవారికి నేనొకటే చెబుతాను. కథలకు ప్రయోజనం ఉంటుంది. ఉండాలి. అందుకు నేనే పెద్ద ఉదాహరణ. జీవధార కథ నన్ను బాగా మార్చింది. అలాంటి కథలు పదుల్లో వస్తే, వందలూ, వేలాదిమంది చదివి, లక్షలూ, కోట్లమందిలో మార్పులొస్తే... ఇప్పుడు ఉన్న ఈ పరిస్థితులు అప్పుడు ఉండవు. నేల నేలలా ఉంటుంది. గాలి గాలిలా ఉంటుంది. ఆకాశం ఆకాశంలా ఉంటుంది. నీరు నీరులా ఉంటుంది. అందరికీ అన్నీ దొరుకు తాయి. కొందరికే అన్నీ దొరికే అవకాశం ఉండదుగాక ఉండదు.

రాత్రి మాస్టారిని చూడాలనిపించింది. వారి కథలు చదువుతూ కూర్చున్నాను. కథకులకు మరణం ఉండదు. వారి కథల్లో వారు జీవిస్తూనే ఉంటారు. పిలిస్తే పలుకుతారు. ❊



జంపతి & శ్రీ అట్లూరి

# రాయలేని 'రచయిత'లు!

## త్రివిక్రమ్ శ్రీనివాస్... గొప్ప రచయిత
## కొరటాల శివ... మంచి రచయిత
## వక్కంతం వంశీ... విజయవంతమైన చిత్రాల రచయిత
## హరీష్‌శంకర్‌ది పదును ఉన్న పెన్ను

రచయితలుగా కెరీర్ ప్రారంభించిన వీళ్లంతా ఇప్పుడు దర్శకులయ్యారు. దర్శకులుగా మారకముందు తమ స్క్రిప్టులతో కథారచనలతో పేరు తెచ్చుకున్నారు. వీరిలో కొందరు తమ కథలతోపాటు మాటలతో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించారు. కానీ బాధాకరమైన విషయం ఏంటంటే, ఒకప్పుడు స్టార్ రైటర్స్‌గా పేరు తెచ్చుకున్న వాళ్లు ఇప్పుడు కథలు రాయలేకపోతున్నారేమో అనిపిస్తోంది. వాళ్లు రాసే నాసిరకం కథలపై విమర్శలు చెలరేగటమే కాదు ఏకంగా కోర్టు కేసులు పడడం గమనించదగ్గ అంశం.

తెలుగు సినిమా రచయితల్లో త్రివిక్రమ్‌ది అగ్రస్థానం. ఈ విషయాన్ని ఎవరూ కాదనలేరు. సాక్షాత్తూ పూరి జగన్నాథ్, రాజమౌళిలాంటివాళ్లు సైతం త్రివిక్రమ్ రచనకు సలామ్ కొట్టారు.

నువ్వే నువ్వే, చిరునవ్వుతో, నువ్వు నాకు నచ్చావ్, మన్మధుడు... ఈ సినిమాల్లో దర్శకుడి కంటే త్రివిక్రమ్ అనే మాటల రచయితే ఎక్కువగా కనిపిస్తాడు. ఆ సంభాషణలకు ప్రేక్షకులు పడిపోయారు. చిన్న చిన్న పదాలతో పెద్ద పెద్ద అర్థాలు వచ్చేలా త్రివిక్రమ్ రాసిన మాటలు, తెలుగు సినిమా డైలాగ్ రైటింగ్‌ని పూర్తిగా మార్చివేశాయి. అప్పటివరకు ఒక పద్ధతిలో ఉండేది సంభాషణల రచన. ఎక్కువగా పరుచూరి బ్రదర్స్, పోసాని కృష్ణమురళి ప్రభావం కనిపించేది. ఎప్పుడైతే త్రివిక్రమ్, తన కలం బలం చూపించారో, అప్పుడిక టాలీవుడ్ మొత్తం త్రివిక్రమ్ శైలికి అలవాటుపడిపోయింది. ఎంత పెద్ద రచయిత అనా, సినిమాలో ఏదో ఒక మూల త్రివిక్రమ్ ప్రభావానికి లోనుకక తప్పని పరిస్థితి ఏర్పడింది. అంతలా తన ప్రభావం చూపించారు ఈ మాటల మాంత్రికుడు.

### సక్రమంగా కాపీ కొడుతున్న త్రివిక్రమ్!

దర్శకుడిగా మారిన తర్వాత కూడా త్రివిక్రమ్ కలం బలం కొనసాగింది. నువ్వే-నువ్వే సినిమాతో

దర్శకుడిగా మారారు త్రివిక్రమ్. ఆ సినిమాకు కథ-స్క్రీన్ ప్లే-మాటలు-దర్శకత్వం అన్నీ ఆయనే. 'అమ్మ-అవకాయ్-అంజలి' అంటూ ఆ సినిమాలో త్రివిక్రమ్ రాసిన మాటలు ఎవర్ గ్రీన్. ఆ తర్వాత కూడా ఇదే పంథా కొనసాగించారు. మహేష్‌బాబుతో అతడు అనే సినిమా తీసినా, పవన్‌కల్యాణ్‌తో జల్సా సినిమా తెర కెక్కించినా వాటిలో ఆయన దర్శకత్వ ప్రతిభతోపాటు కథ-మాటలు కూడా మెరిశాయి. అయితే ఇది ఎక్కువ రోజులు సాగలేదు. రోజులు గడిచేకొద్దీ త్రివిక్రమ్ కలానికి పదును తగ్గింది, ఆయన కథల్లో మెరుపు మసకబారింది. మరీ ముఖ్యంగా ఒరిజినాలిటీ కరువు అవుతోందని, అరువు తెచ్చుకున్న కథలతో సినిమాలు తీయిస్తున్నారు అనే విమర్శలు మొదలయ్యాయి.

అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి వరకు హాలీవుడ్ చిత్రాల నుంచో, యూరోపియన్ చిత్రాల నుంచి కొన్ని సన్నివేశాలు తీసుకొని తనదైన కథను అల్లారు త్రివిక్రమ్. అయితే, అ... ఆ సినిమా నుంచి తెలుగు నవలలను, పాత తెలుగు, విదేశీ చిత్రాలను యధాతధంగా కాపీ కొడుతున్నారనే మాట ఎక్కువైంది.

అ... ఆ సినిమాను మీనా అనే నవల ఆధారంగా తెరకెక్కించారనే విమర్శలు వచ్చాయి. అది నిజమనే విషయాన్ని ఆ తర్వాత త్రివిక్రమ్ అంగీకరించారు. ఇక తాజాగా వచ్చిన *గుంటూరు కారం* సినిమా కూడా కీర్తి కెరటాలు అనే నవల ఆధారంగా తెరకెక్కించారు. ఈ విషయాన్ని ఆయన ఇంకా అంగీకరించలేదు. ఈ రెండు సినిమాల మధ్యలో వచ్చిన అజ్ఞాతవాసి సినిమాను ఆయన లార్గో వించ్ అనే ఫ్రెంచ్ సినిమా కథని కాపీ కొట్టి తీశారు. ఆ ఫ్రెంచ్ దర్శకుడు సోషల్ మీడియా వేదికపై మండిపడ్డారు కూడా. ఇలా కథల పరంగా గత కొన్నేళ్లుగా త్రివిక్రమ్ విమర్శలు ఎదుర్కొంటూనే ఉన్నారు.

### కోర్టుల చుట్టూ కొరటాల

త్రివిక్రమ్ కేవలం విమర్శలు ఎదుర్కోవడం వరకు మాత్రమే పరిమితమయ్యారు. కొరటాల శివ అయితే ఏకంగా కోర్టు కేసులు ఎదుర్కొనే పరిస్థితికి వచ్చారు. ప్రముఖ రచయితా పోసాని కృష్ణమురళికి



బంధువు. అలాగే ఆయన శిష్యుడిగా సినిమా రచయిత గా ఎదిగారు కొరటాల శివ. ఎన్నో మంచి కథల్లో పాలు పంచుకున్నారు. ఆ తర్వాత మిర్చి సినిమాతో దర్శకుడి గా మారారు. ఆ వెంటనే శ్రీమంతుడు సినిమాతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్నారు.

అయితే శ్రీమంతుడు సినిమా నుంచే కొరటాల కథలపై జనాలకు అనుమానాలు మొదలయ్యాయి. శ్రీమంతుడు స్టోరీని స్వాతిపత్రికలో ప్రచురించిన చచ్చేంత ప్రేమ కథ ఆధారంగా కాపీ చేశారని రచయిత శరత్‌చంద్ర గతంలో హైదరాబాద్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దర్శకుడు కొరటాల శివపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

నాంపల్లి కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ, కొరటాల పై కోర్టును ఆశ్రయించారు. శ్రీమంతుడు కథను కాపీ కొట్టారనేందుకు ఉన్న ఆధారాలను విచారణ సమయంలో రచయిత శరత్‌చంద్ర సమర్పించారు. అవి నిజమైనవేనని నిర్ధారిస్తూ రచయితల సంఘం ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ హైకోర్టు... స్థానిక నాంపల్లి కోర్టు ఉత్తర్వులను సమర్థించింది. దీంతో శివ సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాల ధర్మాసనం విచారణ జరిపింది. సినిమా విడుదలైన



8 నెలల తర్వాత రచయిత శరత్‌చంద్ర కోర్టును ఆశ్రయించారని, హైకోర్టు, స్థానిక కోర్టు తమ వాదనలను ఎక్కడా పరిగణనలోకి తీసుకోలేదని కొరటాల తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. అయితే, రచయితల సంఘం నివేదిక ఆధారంగా స్థానిక కోర్టు నిర్ణయం తీసుకుందని, తీర్పులో స్పష్టమైన అంశాలు పొందుపరిచిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కొరటాల శివ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుని తదుపరి విచారణ జరపడానికి ఏమీలేదని స్పష్టం చేసింది. పిటిషన్‌ను మమ్మల్ని డిస్మిస్ చేయమంటారా? లేక మీరే వెనక్కి తీసుకుంటారా అని న్యాయవాది నిరంజన్‌రెడ్డిని కోర్టు ప్రశ్నించగా, తామే పిటిషన్ వెనక్కి తీసుకుంటామని చెప్పడంతో అందుకు అనుమతి ఇచ్చింది. ఇప్పటికీ ఈ సినిమా వివాదం తేలలేదు. తిరిగి స్థానిక కోర్టులో తేల్చుకుంటామంటున్నారు మేకర్స్.

కొరటాల శివ తీసిన *భరత్ అనే నేను* సినిమాపై కూడా విమర్శలున్నాయి. ఒక హాలీవుడ్ సినిమా స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించారంటూ అప్పట్లో సోషల్ మీడియా కోడైకూసింది. అయితే అదేమంత వివాదాస్పదం కాలేదు. శ్రీమంతుడు తర్వాత ఆ స్థాయిలో వివాదం ఎదుర్కొన్న సినిమా కొరటాల తీసిన ఆచార్య.

చిరంజీవి హీరోగా ఆచార్య సినిమా తెరకెక్కించారు కొరటాల. సినిమా సెట్స్ పై ఉన్న టైమ్‌లోనే ఆ కథ తనదంటూ ఓ రచయిత గొడవ చేశాడు. సినిమా విడుదలవ్వకుండా కథపై ఎలా విమర్శలు చేస్తారని, కాపీ రైట్ వేస్తారని కొరటాల వాదించారు. దీనిపై అప్పట్లో ఓ రేంజ్‌లో గొడవ జరిగింది. ఏకంగా టీవీ ఛానెళ్లలో చర్చలు కూడా వచ్చాయి. దీంతో స్వయంగా చిరంజీవి రంగంలోకి దిగి ఈ గొడవను సెటిల్ చేశారనే వార్తలొచ్చాయి. ఇలా ఒకప్పుడు మంచి రైటర్ అనిపించుకున్న కొరటాల శివ ఇప్పుడు వేరేవాళ్ల కథలను తన కథలుగా మలుచుకుంటున్నారు అనే ఆరోపణలు ఎక్కువ అయ్యాయి.

### రీమేక్ కథ - రీమిక్స్ కథనం

దర్శకుడు హరీశ్‌శంకర్ కూడా మంచి రైటర్. ఆయన కథల కన్నా మంచి సంభాషణలు రాస్తారు. అయితే ఇన్నేళ్ల కెరీర్‌లో కేవలం రెండే రెండు సినిమాలకు సొంతంగా కథ రాసుకున్నారు. మిగతావన్నీ రీమేకులే. రీమేక్ సినిమాలు తీసుకోవడం, వాటికి మెరుగులు దిద్దడంతోనే ఆయన కెరీర్ కొనసాగుతోంది. సొంత కథలు మానేసి, రీమేక్స్‌పై ఆధారపడడం చాన్నాళ్ల కిందటే మొదలుపెట్టారు హరీశ్‌శంకర్.

ఆయన తీసిన *గబ్బర్ సింగ్* సినిమాకి బాలీవుడ్‌లో సూపర్ హిట్టయిన *దబాంగ్* ఆధారం. పవన్‌కళ్యాణ్ స్టయిల్‌కు తగ్గట్టు మార్పుచేర్పులు చేయడంలో హరీశ్



పూర్తిగా విజయం సాధించారు. ఆ తర్వాత గద్దలకొండ గణేష్ అనే సినిమా తీశారు. అది కూడా తమిళంలో విజయవంతమైన జిగర్తాండ అనే చిత్రానికి రీమేక్. గతేడాది పవన్‌కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్‌సింగ్ అనే సినిమా మొదలుపెట్టి మధ్యలో నిలిపివేశారు. పవన్ కళ్యాణ్ ఎన్నికల హడావిడి నుంచి బయటికి వచ్చాక మళ్లీ మొదలుపెడతారు. ఈ గ్యాప్‌లో రవితేజ హీరోగా మిస్టర్ బచ్చన్ అనే సినిమా మొదలుపెట్టారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ జరుగుతోంది. అయితే అటు పవన్‌కళ్యాణ్ హీరోగా మొదలుపెట్టిన ఉస్తాద్ భగత్ సింగ్, ఇటు రవితేజతో తీస్తున్న మిస్టర్ బచ్చన్- రెండూ రీమేక్ కథలే. ఉస్తాద్ భగత్ సింగ్ తమిళంలో హిట్ అయిన తేరి చిత్రానికి రీమేక్. మిస్టర్ బచ్చన్‌కి హిందీ మూవీ రెయిడ్ ఆధారం.

దువ్వాడ జగన్నాధమ్ తర్వాత హరీష్‌శంకర్ సొంతంగా కథ రాయలేదు.

**రాయలేకపోతున్న రచయితల జాబితా పెద్దదే!**

ఇప్పుడీ జాబితాలోకి వంశీ పైడిపల్లి కూడా చేరేలా ఉన్నాడు. మంచి కథలు రాస్తాడనే పేరున్న ఈ దర్శకుడు మహేష్‌తో మహర్షి అనే సినిమా తీశాడు. శ్రీమంతుడు కాపీ రైట్ అంశాన్ని తెరపైకి తెచ్చిన రచయిత శరత్‌చంద్రనే మహర్షి సినిమాపై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. తను రాసిన సమాహారం అనే సినిమాను సీన్-బై-సీన్ కాపీ కొట్టి మహర్షి సినిమా తీశారని, శ్రీమంతుడు సినిమా వివాదం కొలిక్కి వచ్చిన తర్వాత మహర్షి సినిమాపై చట్టపరంగా ముందుకెళ్తానని ఆయన అంటున్నారు. సినీ రచయితలు వంశీ పైడిపల్లి, అహిషోర్ సోలమన్‌ను కోర్టుకు ఈడుస్తానని ఆయన చెబుతున్నారు.

ఇక వక్కంతం వంశీది మరో వ్యథ. ఈయన టాలీవుడ్ స్టార్ రైటర్. కేవలం రచయితగా ఉంటూనే కోట్ల రూపాయల రెమ్యూనరేషన్ తీసుకునేవాడు. వక్కంతం ఓ కథ రాస్తే, మేకర్స్ ఆ విషయాన్ని గొప్పగా చెప్పుకునే వారు. రేసుగుర్రం, కిక్ లాంటి సినిమాలకు కథ అందించింది ఇతడే. ఇలా హిట్ రైటర్‌గా పేరు తెచ్చుకున్న వక్కంతం వంశీ, దర్శకుడిగా మారిన తర్వాత కథలు రాయలేకపోతున్నాడు.



అల్లు అర్జున్ హీరోగా నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా అనే సినిమా తీశాడు వక్కంతం. దర్శకుడిగా అతడికి ఇదే తొలి సినిమా. ఈ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. అది కూడా ఒక పాత హిందీ చిత్రాన్ని, ఒక హాలీవుడ్ చిత్రాన్ని కలిపి కథ వండారు అనే మాట వచ్చింది. గతేడాది నితిన్‌తో ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్ అనే సినిమా తీశాడు. దర్శకుడిగా ఇది అతడికి రెండో ప్రయత్నం. ఈ సినిమా కథ కూడా ఏమంత గొప్పగా లేదు, పైగా సినిమా కూడా ఫ్లాప్ అయింది. దీంతో మంచి రైటర్‌గా తెచ్చుకున్న పేరును చేజేతులా పోగొట్టుకుంటున్నారు వక్కంతం వంశీ. ఇతర దర్శకులకు, హీరోలకు హిట్స్ వచ్చే కథలు రాసిన వక్కంతం తన సొంత డైరెక్షన్లో హిట్ కథలు రాసుకోలేదు.

పూరి జగన్నాధ్- ఎంతోమంది మంచి రైటర్ల మధ్య పంచ్ రైటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. రాత్రికి రాత్రి కథ-స్క్రీన్‌ప్లే-డైలాగ్స్ పూర్తి చేయగల దమ్మున్న రచయిత పూరి జగన్నాధ్. దర్శకుడిగా ఇతడు ఎంత సక్సెస్ అయ్యాడో, కథకుడిగా, మాటల రచయితగా కూడా అంతే సక్సెస్ అయ్యాడు. అలా ఎన్నో హిట్ సినిమాలిచ్చిన ఈ దర్శకుడు రీసెంట్ గా తన రైటింగ్ తో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. పూరి నుంచి మంచి కథలు రావడం లేదన్నది అందరి కామన్ ఆరోపణ.

ఈ విమర్శ చాలా ఏళ్లుగా ఉన్నప్పటికీ, లైగర్ సినిమాతో ఆ వాదన తారాస్థాయికి చేరింది. ఇలా టాలీవుడ్‌లో దర్శకులుగా మారిన చాలామంది రచయితలు, ప్రస్తుతం కథలు రాయలేక ఇబ్బంది పడుతున్నారు. కథలు లేక కదలలేక సాగుతోంది ప్రయాణం.

# WE ARE LOOKING

CURIE LEARNING
*learning with the leader ...*

## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**